www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 4 ఫిబ్రవరి 2023



సంకల్ప దీక్షలో యుటిఎఫ్ జిల్లా నాయకులు

రాయచోటి : సిపిఎస్‌ను, జిపిఎస్‌న్ ఒప్పుకునేది లేదని, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం గన్నవరంలో చేపట్టిన సంకల్ప దీక్షలో అన్నమయ్య జిల్లా నాయకులు పాల్గొని సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాబిర్ మాట్లాడుతూ పోలీసు నిర్బంధాలను దాటుకొని గన్నవరం చేరుకున్నామని, కానీ పోలీసులు దీక్ష భగ్నం చేసిన తరువాత యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో పిడిఎఫ్ఎమ్ఎల్‌సిలు, రాష్ట్ర నాయకత్వం అధ్వర్యంలో చేపట్టిన దీక్షలోనూ పాల్గొన్నామన్నారు కార్యక్రమంలో సిపిఎస్ జిల్లా కన్వీనరు రమణ మూర్తి, నాయకులు బాబు, శ్రీధర్, రామచంద్ర, రవి కుమార్ పాల్గొన్నారు.



దీక్షలో పాల్గొన్న అన్నమయ్య జిల్లా యుటిఎఫ్ నాయకులు

కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ రాస్తారోకో

- బడ్జెట్ ప్రతులు దగ్ధం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ రాయచోటి పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం సర్కిల్ లో కొత్తపేట రోడ్డులో సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. బడ్జెట్ ప్రతులను దగ్ధం చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలాసీతారామన్ పార్లమెంట్‌లో పవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర, దేశ ప్రజలను మరోసారి దగా చేశారని తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు, రైల్వే ప్రాజెక్టుల ఊసే ఎత్తలేదన్నారు. వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటనేలేదని చెప్పారు. రాజధాని అమరావతి నిర్మాణానికి నిధుల కేటాయింపులేదని మండిపడ్డారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి నిధుల ఊసేలేదని వాపోయారు. పోలవరం ప్రాజెక్టుకు నిధులు పెంచకపోగా నిర్వాసితులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ఆహారం, ఎరువులు, వంటగ్యాస్ సబ్సిడీలో కోత పెట్టి పేదలు, రైతుల నోట్లో మట్టి కొట్టే విధంగా బడ్జెట్ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ ఉపాధి హామీని ప్రవేశపెట్టకపోగా, గ్రామీణ ఉపాధి హామీకి రూ.30 వేల కోట్ల మేర మోడీ ప్రభుత్వం కోత విధించిందని తెలిపారు. రాష్ట్రానికి బిజెపి ప్రభుత్వం చేస్తోన్న అన్యాయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రశ్నించకపోవడం సరికాదన్నారు.



రాస్తారోకో నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

యుద్ధప్రాతిపదికన భూములను గుర్తించాలి : కలెక్టర్

ప్రజాశక్తి -రాయచోటి

ప్రభుత్వ అసైన్మెంట్ భూములు గుర్తింపు ప్రక్రియ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి త్వరగా ప్రతిపాదనలు పంపించాలని తహశీల్దార్లను కలెక్టర్ గిరీష పిఎస్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అసైన్మెంట్ భూములు, రీ-సర్వే, క్లరికల్ కరెక్షన్స్ ఆఫ్ మాడ్యుల్స్ డిజిటల్ సిగ్నేచర్ స్టేటస్, హౌస్ సైట్స్ తదితర రెవెన్యూ అంశాలపై ఆర్‌డిఒలు, తహశీల్దార్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ భవన నిర్మాణానికి స్థలం చూపించడంలో నిర్లక్ష్యం వహించకుండా వచ్చే వారం నాటికి గ్రౌండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అసైన్‌మెంట్‌కు సంబంధించి ఇప్పటివరకు ఎంత భూమిని గుర్తించారు, ఇంకెంత గుర్తించాల్సి ఉంది, మొత్తం ఎన్ని ఫైల్స్ సిద్ధం చేయాలి, ఎన్ని చేశారు, ఇంకను చేయాల్సినవి ఎన్ని తదితర అంశాలలో కలెక్టర్ సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. రీసర్వే అంశంలో భాగంగా గ్రామాలలో మాడ్యుల్స్ అన్ని పక్కాగా పూర్తి చేయాలని చెప్పారు. శాశ్వత భూ హక్కు పత్రాలు, పాసుబుక్ లను అందుకున్న రైతులు ఇకెవైసి నమోదు పెండింగ్ లేకుండా పూర్తి చేయించాలని అన్నారు. భూ హక్కు పత్రాలు ఇకెవైసి 7750 పూర్తి చేశారని, 2003 చేయాల్సి ఉందని, తహశీల్దార్లు సీరియస్ గా తీసుకొని పూర్తి చేయాలన్నారు. వచ్చేవారం నాటికి ఎట్టి పరిస్థితుల్లో కూడా ఎండింగ్ ఉండకూడదన్నారు. అనంతరం క్లరికల్ కరెక్షన్స్ ఆఫ్ మాడ్యుల్స్ - డిజిటల్ సిగ్నేచర్ ప్రగతి పై సమీక్షించి పలు సూచనలు జారీ చేశారు. జగనన్న కాలనీ లేఅవుట్ రెవెన్యూ రికార్డులోని ఆన్‌లైన్‌లో పొందుపరిచేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లను ఆదేశించారు. సోమవారం నాటికల్లా ఇంటి పట్టాలు పొందిన లబ్ధిదారుల ఇకెవైసి పూర్తి చేయించాలన్నారు. జగనన్న కాలనీ లేఅవుట్ లో ఇంకా ప్లాట్‌లు ఖాళీగా ఉంటే, 90రోజుల ఇళ్ల దరఖాస్తులకు అర్హులైన వారికి ఇంటి పట్టా మంజూరుతో పాటు ఫ్లాట్ అలాట్ చేయాలన్నారు. త్వరలో జరగబోయే గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ స్టేషన్ ప్రపోజల్ మంగళవారం కల్లా పంపించాలని ఆదేశించారు. జిల్లాలో ఫారం -6 క్లెయిమ్స్ పెండింగ్ 2645, అన్ని ఫారాలు 5600 పెండింగ్లో ఉన్నాయని, త్వరగా పూర్తి చేయాలి అన్నారు. సమీక్షలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, రాజంపేట సబ్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఒ సత్యనారాయణ, రాయచోటి, మదనపల్లె ఆర్‌డిఒలు రంగస్వామి, మురళీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి జయరాజ్, తహశీల్దార్లు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

రైతు బజార్ ఏర్పాటుతో దళారీ వ్యవస్థకు చెక్

- పునః ప్రారంభంలో ఎంఎల్ఎ శ్రీకాంత్ రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

రైతులు, కొనుగోలుదారులకు లాభదాయకంగా ఉండేలా వైఎస్ఆర్ రైతు బజార్‌ను అభివృద్ధి చేస్తామని, దళారీ వ్యవస్థకు చెక్ పెట్టినట్లవుతుందని ఎంఎల్ఎ గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని బాలికల హైస్కూల్ సమీపంలో రూ 1 కోటి నిధులుతో నిర్మించిన వైఎస్ఆర్ రైతు బజార్‌ను పునః ప్రారంభించారు. రైతుల అంగళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు, వినియోగదారుల మధ్య దళారీ వ్యవస్థను రూపుమాపడానికి ప్రభుత్వం వైఎస్ఆర్ రైతు బజార్ లను ఏర్పాటు చేసిందన్నారు. ఈ క్రమంలోనే ఆరు నెలల కిందట రాయచోటిలో వైఎస్ఆర్ రైతు బజార్‌ను ప్రారంభించామని చెప్పారు. నియోజక వర్గపరిధిలోని అర్హత కలిగి కూరగాయలు, పంటలు పండించుకుని కమీషన్లు లేకుండా , విక్రయించుకునే రైతులకు రైతు బజార్ మంచి వ్యాపార కేంద్రంగా మారనుందని తెలిపారు. కొనుగోలు దారులకు కూడా రైతులు పండించి విక్రయించే తాజా కూరగాయలు సరసమైన ధరలకు లభిస్తాయన్నారు. మొదటి రోజు పెద్దఎత్తున కొనుగోలుదారులు వచ్చేలా మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు చేసిన కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, మదనపల్లె నియోజక వర్గ పరిశీలకులు హాబీ బుల్లాఖాన్, వైస్ చైర్మన్ తబ్రేజ్, యువజన విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదన మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు దిన్నెపాడు రవిరాజు, లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, చెన్నూరు అన్వర్ బాష, రామాపురం జడ్‌పిటిసి మాసన వెంకట రమణ, వైస్ ఎంపిపి రవిశంకర్ రెడ్డి, జాకీర్,జిన్నా షరీఫ్, సుగవాసి శ్యామ్,ఫయాజ్ అహమ్మద్, పల్లా రమేష్, జయన్న నాయక్,రియాజ్, షిరిడీసాయి కళాశాల డైరెక్టర్ మనోజ్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.



రైతు బజార్‌లో దుకాణాలు పరిశీలిస్తున్న ఎంఎల్ఎ

బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

- శ్రద్ధగా చదివితే లక్ష్యాన్ని సాధించవచ్చు
-ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి

ప్రజాశక్తి - ముద్దనూరు

విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళికబద్ధంగా ఇష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధించి ఉన్నత స్థానంలో నిలుస్తారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సిఎస్ కడప జిల్లా ముద్దనూరు మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలకు విచ్చేశారు. ముద్దనూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ సరళ, వైసిపి మండల కన్వీనర్ శ్రీధర్ రెడ్డి ఆయన్ను శాలువాతో సన్మానించి పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల తరగతి గదులను పరిశీ లించారు. పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠాలు శ్రద్ధగా విని క్రమశిక్షణతో చదవాలని చెప్పారు. ప్రణాళికబద్ధంగా చదివి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. కష్టపడే మనస్తత్వం కలిగి ఉండాలని పేర్కొన్నారు. ప్రపంచంలో పోటీ పడే స్థాయికి విద్యార్థులు రాణించాలన్నారు. ఆంగ్లంలో పట్టు సాధించేందుకు 8వ తరగతి నుంచే ఇంగ్లీష్ పేపర్ చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరం అన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశా లలకు కార్పొరేట్ స్థాయిలో వసతులు కల్పిస్తుం దన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యా రంగానికి ప్రాధాన్యతనిచ్చి విద్యార్థుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని, దేశంలో ఎక్కడా ఇలాంటి సంక్షేమ పథకాలు ఇవ్వలేదని పేర్కొన్నారు. విద్యార్థులకు డిజిటల్ విద్యా బోధన చేసేందుకు రూ. 600కోట్లతో 6 లక్షల ట్యాబులు పంపిణీ చేసిం దన్నారు. పాఠాలు నేర్పిన పాఠశాలకు గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. విద్యాభ్యాసం రోజుల్లో చిన్ననాటి జ్ఞాపకాలను అనుభవాలను గుర్తు చేసుకుని పిల్లలతో పంచుకున్నారు. కడప జిల్లా కలెక్టర్ విజయ రామరాజు మాట్లాడుతూ సిఎస్ ఈ పాఠశాలలో చదువుకుని రాష్ట్రంలో అత్యున్నతమైన స్థానంలో ఉన్నారన్నారు. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని చదివితే విజయం సాధించవచ్చన్నారు. విద్యను అభ్యసించిన పాఠశాలకు చేయూత నిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. పాఠశాలకు వాచ్‌మెన్ లేరని, మైదానం ఎత్తు పెంచేలా చర్యలు తీసుకోవాలని సిబ్బంది సిఎస్, కలెక్టర్లను కోరారు. అనంతరం జవహర్‌రెడ్డి స్నేహితుడు, విశ్రాంత ఉపాధ్యా యులు నారాయణరెడ్డి స్వగృహంలో విద్యార్థులతో కలిశారు. కార్యక్రమంలో కడప ఎస్‌పి అన్బురాజన్, కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి ప్రభాకర్ రెడ్డి, జడ్‌పి సిఇఒ సుధాకర్‌రెడ్డి డిఇఒ దేవరాజ్, ఆర్‌డిఒ శ్రీనివాసులు, డిఎస్‌పి నాగరాజు, మాజీ ఎంపిపి మునిరాజా రెడ్డి పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి

జగనన్న ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

ప్రజాశక్తి - రాయచోటి

నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా జగనన్న ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని కలెక్టర్ గిరిష పిఎస్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ గిరీష పిఎస్ జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలు, ఎస్ డబ్ల్యు పిసి షేడ్స్ నిర్మాణాలు, తదితర అంశాలపై తహశీల్దార్లు, ఎంపిడిఒలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలు మరింత వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి రోజురోజుకూ పురోగతి కనిపించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఒక్కో లబ్ధిదారునికి రూ.35 వేలు రుణం ఇప్పించాలన్నారు. ఇందుకు ఇంజినీరింగ్ అసిస్టెంట్లు సంబంధిత అధికారులతో మాట్లాడి లబ్ధిదారులకు రుణం ఇప్పించే ఏర్పాట్లు చేయాలన్నారు. బిల్లులు పెండింగ్ లేకుండా సకాలంలో మంజూరు చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణాన్ని ప్రతి ఒక్కరూ విధిగా భావించి లేఅవుట్ వారీగా ఇచ్చిన లక్ష్యాలను అధిగమించాలని అధికారులను ఆదేశించారు. పేదల ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ దృష్టిలో పెట్టుకొని పనిచేయాలన్నారు. హౌసింగ్ రిలేటెడ్ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తి అయ్యేటట్లు చూడాలన్నారు. కొన్ని మండలాలలో అనుకున్న స్థాయిలో ఇళ్ల నిర్మాణాలు జరగడంలేదని, వచ్చే వారం నాటికి ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి కనిపించాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాల ప్రగతి సాధనలో నిర్లక్ష్యం చేయడం, లక్ష్యంలో వెనుకబడిన అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాకు మొత్తం 501ఎస్ డబ్ల్యు పిసి షెడ్లు మంజూరయ్యాయని, ఇందులో62 షెడ్ల నిర్మాణాలు ఇంకా పూర్తి కాలేదని చెప్పారు. ఇవన్నీ వచ్చే వారం నాటికి పిల్లర్ లెవల్‌కు తీసుకురావాలన్నారు. ప్రతి ఎస్ డబ్ల్యూ పిసి షెడ్డు కు రోడ్డు కనెక్టివిటీ, నీటి సౌకర్యం, కల్పించి ప్రతి షెడ్డు కు తప్పకుండా నేమ్ బోర్డు రాయించాలన్నారు. కార్యక్రమంలో డిపిఒ ధనలక్ష్మి, హౌసింగ్ పీడీ శివయ్య, పంచాయతీరాజ్ ఎస్ఇ సురేష్ కుమార్ పాల్గొన్నారు.



అధికారులనుద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్

కళాతపస్వికి సిపిఎం నివాళి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

సినీ దర్శకుడు కె.విశ్వనాథ్ మృతి పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) అన్నమయ్య జిల్లా కమిటీ సంతాపం వ్యక్తం చేసింది. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఒక స్టూడియోలో సౌండ్ రికార్డు ఆర్టిస్టుగా సినీ జీవితం ప్రారంభించిన కె.విశ్వనాథ్ దర్శకుడిగా సామాజిక సంస్కరణల ఆవశ్యకతపై అనేక మంచి చిత్రాలు అందించారని కొనియాడారు. విశ్వనాథ్ చిత్రాలలో తెలుగు సంస్కృతి ప్రతిబింబిస్తుందని అభివర్ణించారు. ఆయన మరణం సినీ రంగానికి తీరని లోటన్నారు. ఎన్నో అపురూప చిత్రాలు నిర్మించారని చెప్పారు.

ప్రభుత్వం నిరంకుశ ధోరణిని వీడాలి

పీలేరు : రాష్ట్ర ప్రభుత్వం తన నిరంకుశ ధోరణిని వీడాలని యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కవ్వం సదాశివరెడ్డి తెలిపారు. సిపిఎస్ రద్దు కోరుతూ శుక్రవారం విజయవాడలో యుటిఎఫ్ నాయకులు చేపట్టిన సంకల్ప దీక్షను భగ్నం చేసి, వారిని అరెస్టు చేయడాన్ని వ్యతిరేకిస్తూ పీలేరులో యూటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి తన పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలను అణిచివేయడానికి ప్రయత్నించడం అన్యాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులను ఓ ప్రతిపక్షంగా చూడ్డంమానేసి వారికి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు పిఆర్‌సి సక్రమమైందని, దాన్ని ఇస్తామని, డిఎ బకాయి లేకుండా ఇస్తామని, ఉద్యోగులకు వారంలోగా సిపిఎస్ రద్దు చేస్తామని, ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. పోగా అక్రమ అరెస్టులు, నిర్బంధాలు, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని వాపోయారు. పభుత్వం తన పద్ధతిని మార్చుకోక పోతే వచ్చే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అరెస్టు చేసిన యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని, లేదంటే మండల, జిల్లా స్థాయిలో పోరాటాలు మొదలు పెడతామని కూడా వారు హెచ్చరించారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా నాయకులు శివారెడ్డి, అక్రం బాష, చంద్రశేఖర్, రాధాకృష్ణ, చెంగారెడ్డి, వెంకటరమణారెడ్డి, సుధాకర్, రఫీ, ఈశ్వర మహేంద్ర పాల్గొన్నారు.

'విదేశీ విద్యాదీవెన'ను సద్వినియోగం చేసుకోవాలి

రాయచోటి : జగనన్న విదేశీ విద్యాదీవెన పథకాన్ని అర్హులైన విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొనేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ గిరిష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జగనన్న విదేశీ విద్యా దీవెన పథకాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. జిల్లా స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి జాకీర్ హుస్సేన్, బీసీ సంక్షేమ శాఖ అధికారి సందప్ప, గిరిజన సంక్షేమ శాఖ అధికారి అప్పలాం, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం పేద విద్యార్థులకు వరం లాంటిదని, జిల్లాలోని అర్హులైన విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. జగనన్న విదేశీ విద్యా దీవెన పథకంపై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. అన్నమయ్య జిల్లాలో జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం ద్వారా నలుగురు విద్యార్థులు ఎంపికరయ్యారని చెప్పారు. వారిలో ఎం.కౌశిక్ కుమార్‌కు రూ. 643750, బి.హర్షవర్ధన్ రెడ్డి రూ. 648885, కె. నేతన్ అస్టిల్ కు రూ.6630 63, సయ్యద్ ముస రూ. 600400, మొత్తం రూ. 2556098 లను విద్యార్థుల తల్లుల ఖాతాలకు జమ చేశామన్నారు. అనంతరం నలుగురు విద్యార్థుల తల్లిదండ్రులకు మెగా చెక్కును కలెక్టర్ అందజేశారు.

వసతి గృహాల్లో జిల్లా జడ్జి తనిఖీ

కడప : ప్రభుత్వ బాలుర వసతి, ప్రభుత్వ పరిశీలన గృహాలను శుక్రవారం కడప జిల్లా సీనియర్ సివిల్ జడ్జి ఎస్. కవిత పరిశీలించారు. అక్కడ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. పిల్లలకు అందుకున్న వసతి సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లను పరిశీలించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కోసం స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015 వివరించారు. పిల్లల పట్ల ఎప్పటికప్పుడూ తగు జాగ్రత్త వహించాలని ఆదేశించారు. ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు.



ఎంపికైన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

ప్రాంగణ ఎంపికల్లో 'సాయి' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి రాయచోటి

సాయి ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న 11 మంది విద్యార్థులు క్యూ స్పైడర్ సంస్థ, ప్రతినిధులు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి ఎంపికయ్యారని సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ నిర్వహించిన వివిధ దశల ఎంపిక ప్రక్రియలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం నుంచి 9 మంది, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం నుండి 2 ఎంపికయ్యారని వివరించారు. ఎంపికైన వారికి 4 లక్షల వార్షిక వేతనం అందుతుందని తెలియజేశారు. కళాశాలలో ప్రతి విద్యార్థికీ ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. పోటీ పరీక్షలలో ప్రతిభ కనపరచడానికి అవసరమగు అర్థమెటిక్, కమ్యూనికేషన్ స్కిల్స్, రీజనింగ్ వంటి అంశాలపై ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి కొత్తపల్లి ఇంతియాజ్ విభాగాల అధిపతులు , అధ్యాపకులు అభినందించారు.

ఇసుకాసురులు

- వాగులు, వంకల్లో తోడేస్తున్న వైనం
- పట్టపగలే జెసిబిలతో దోపిడీ
- పట్టని అధికారులు

ప్రజాశక్తి - ములకలచెరువు

ఇసుక రేవులు ఇసుకాసురుల పాలిట కాసుల వర్షం కురిపిస్తోంది. మండలంలోని కాలువపల్లె, గూడుపల్లె, వేపూరికోట, దేవుళ చెరువు, పెద్దపాళ్యం ప్రాంతాల్లోని వాగుల్లో, వంకల్లో ఇసుకను పట్టపగలే జెసిబి సాయంతో లోడేస్తున్నారు. జాతీయ రహదారి పక్కన ఇసుక లోడేస్తున్నా అధికారులు పట్టిం చుకున్న పాపన పోలేదు. దీంతో ఇసుకాసురుల అగడాలు మితి మీరుతున్నాయి ములకలచెరువు మండలం, పెద్దపాళ్యం సమీపంలోని ఉన్న పెద్దేరు వాగులో రోజూ సుమారు పది ట్రాక్టర్లతో పట్టపగలే ఇసుకను లోడేస్తున్నారు. ప్రభుత్వ వాగులో ఇసుకను జెసిబిలతో ట్రాక్టర్లకు ఎక్కించి తరలిస్తుండడంతో నిరుపేదలకు అధిక ధరలకు అమ్ముకుంటున్నారు. లోడు ధర సుమారు రూ. 3వేలకు పైగా ఇసుకను విక్రయిస్తున్నారు. మండలంలోని ఇసుకాసురుల ఆగడాలు అధికమయ్యాయి. తెల్లవారుజామున 4 గంటల నుంచే ఇసుక తరలిస్తున్నారు. గత ఏడాది స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్, ఎంపిడిఓ, ఎస్సై, ఇసుక ట్రాక్టర్ల యాజ మానులతో సమావేశం నిర్వహించారు. ఒక్కో ట్రాక్టర్ రోజూ రెండు లోడ్లు కంటే ఎక్కువ ఇసు కను తరలించరాదని ఆదేశాలు జారీ చేశారు. ఇసుక తరలించేందుకు తహశీల్దార్, ఎంపిడిఒ, పంచాయతీ కార్యదర్శి సంతకాలతో కూడిన అనుమతి తీసుకోవాలని సూచించారు. పస్తుతం ఈ ఆదేశాలు గాలిలో కలిసి పోయాయి. అధికారుల అనుమతి లేకుండానే ఇష్టా రాజ్యంగా ఇసుకను తలిస్తున్నారని పలువురు వాపోతున్నారు. అధికార పార్టీ నాయకుల నుంచి అధికారులపై ఒత్తిళ్లు తెచ్చి ఇసుకను తరలిస్తున్నారు సమాచారం. పెద్ద పాళ్యం సమీపంలోని జాతీయ రహదారి పక్కనున్న పెద్దేరులో జెసిబిలతో అధిక లోతుగా ఇసుకను తోడేస్తున్నారు. ఈ విషయం అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదు. ఇసుకాసురలకు అధికారులు అండ దండలు ఉండడంతో వారి ఆటలు సాగుతున్నాయి. నిబంధనలు పాటించాల్సిన అధికారులే ఇలా చేయడం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



పెద్దపాళ్యం సమీపంలోని పెద్దేరులో ఇసుకను తోడుతున్న జెసిబి

అనుమతి లేకుండా తరలిస్తే కేసులు

ఇసుక తరలించే వారు అధికారుల నుంచి పర్మిట్లు పొందాలి. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే వాహనాలు జప్తు చేస్తాం. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి ఇసుకను తోడితే కఠినంగా వ్యవహరిస్తాం. అధికారుల నిర్ణయించిన ధర కంటే అధిక ధర లకు అమ్మితే చర్యలు తీసుకుంటాం.

- మల్లిక, సీఐ, ఎస్ఇబి, ములకలచెరువు.


నియామక పత్రాన్ని అందుకుంటున్న శ్రీకాంత్ యాదవ్

రెండవ వైస్ ఎంపిపిగా శ్రీకాంత్ యాదవ్

ప్రజాశక్తి-కలికిరి

రెండవ వైస్ ఎంపిపిగా గుట్టపాలెం ఎంపిటిసి బర్నేపల్లి శ్రీకాంత్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎన్నికల అధికారి వెంకటముని నాయుడు ఆధ్వర్యంలో రెండో ఎంపిపి ఎన్నిక సజావుగా జరిగింది. మొదట గుట్టపాలెం ఎంపిటిసి బర్నేపల్లి శ్రీకాంత్‌ను రెండవ వైస్ ఎంపిపి అభ్యర్థిగా ఎంపిపి నూర్జహాన్ ప్రతిపాదించగా మిగిలిన సభ్యులు అతని పేరును బలపరచడంతో, శ్రీకాంత్ రెండవ వైస్ ఎంపిపిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి వెంకటముని నాయుడు ఎంపిడిఒ గంగయ్యతో కలిసి నియామక పత్రాన్ని అందజేశారు. అతని నియామకం పట్ల గుట్టపాలెం సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపిపి నూర్జహాన్‌తో పాటు పలువురు అభినందించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ వైస్ ఎంపిపిగా పదవి వచ్చినందుకు సంతోషం ఉందన్నారు. తనకు పదవికి వచ్చేందుకు సహకరించిన సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపిపి నూర్జహాన్‌కు, ఎంపిటిసి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ముస్లిం మైనార్టీ చైర్మన్ ఇక్బాల్ అహ్మద్

అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రజాశక్తి-కలికిరి

ముస్లిం మైనార్టీ రాష్ట్ర కమిషన్ చైర్మన్ ఇక్బాల్ అహ్మద్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి అగమొహిద్దిన్ ఆధ్వర్యంలో మరుకుంటపల్లి పంచాయతీ గజ్జలవారిపల్లెలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పంచాయతీ అభివృద్ధి కోసం వచ్చిన ఎంపీ, ఎంపిపి నిధులు రూ.25 లక్షలతో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ముందుగా మసీదులో వారు ప్రార్థనలు చేసి అనంతరం పంచాయతీ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సహదేవరెడ్డి, మండల కో– ఆప్షన్ సభ్యులు రిజ్వాన్, వైసిపి మండల మైనార్టీ నాయకులు, గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

33 కెవి, 11కేవీ లైన్లకు సమీపంలో ఉన్నటువంటి చెట్లు తొలగించే కార్యక్రమంతో పాటు మరమ్మతులు ఉన్నందున 33/11కెవి కొండ్లోపల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న పరిసర గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా శనివారం ఉదయం గంటలు 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిలిపి వేయబడునని ఎపిఎస్‌పిడిసిఎల్ డిఇ ఎం.సురేంద్రనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగ దారులు విద్యుత్ సంస్థకు సహకరించవలసినదిగా ఈ సందర్భంగా ఆయన కోరారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

ప్రజాశక్తి-కలికిరి

రైతులు వివిధ పంటల్లో అవసరానికి మించి రసాయనిక ఎరువులు, మందులు వాడడం వల్ల ఆర్థికంగా నష్టపోవడంతో పాటు భూసారం కూడా బాగా తగ్గి పోతుందని, పంటల్లో సమగ్ర యాజన్య పద్ధతులపై అవగాహన కల్పంచడానికి కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం సేద్య విభాగ శాస్త్రవేత్త సహదేవ నగిరిపల్లెలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించుకొని సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు, జీవన ఎరువులు లాంటివి వాడాలని సూచించారు. భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యం చేపట్టినట్లయితే పంటకు సిఫారసు చేసిన మోతాదు మేరకు పోషకాలు అందించవచ్చని తెలిపారు. పంటకు స్థూల పోషకాలతో పాటు సూక్ష్మ పోషకాలు కూడా అవసరమని అన్నారు. రైతులు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా సూక్ష్మ పోషకాలకు సంబంధించిన ఎరువులు వాడాలని సూచించారు. కార్యక్రమంలో పత్తేగడ వివిఎజి సాయిలోకేష్, రైతులు పాల్గొన్నారు.

7న పుల్లంపేట మండల సమావేశం

ప్రజాశక్తి-పుల్లంపేట

ఈనెల 7న మంగళవారం ఉదయం 10:30 గంటలకు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ ప్రకాశం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిపి ముద్ద బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని తెలిపారు. సమావేశానికి సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్పిటిసి, అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఎంపిడిఒ ప్రకాశం తెలిపారు.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

పాఠశాలలోని విద్యార్థులకు ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజనాలు నాణ్యతగా వండి వడ్డించాలని ఎంఇఒ త్యాగరాజు తెలిపారు. శుక్రవారం దాదంవడ్డెపల్లె ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. పిల్లల అభ్యసనా స్థాయిని తెలుసుకొని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలన్నారు. ఈయన వెంట టీచర్లు మెహరూన్, సిఆర్‌పి సుధాకర్ ఉన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన

ప్రజాశక్తి- కలకడ

మండలంలోని ఏనుగొండపాలెం పంచాయతీ దిగుపాలెంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించినట్లు వైద్యాధికారి జవహర్‌బాబు తెలిపారు. చర్మము పై స్పర్శ లేని రాగి రంగు కలిగిన మచ్చల కుష్ఠు వ్యాధి గా గుర్తించ వచ్చుని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ జయరామయ్య, ఎఎన్ఎం లక్ష్మి, హైమవతి. నరసమ్మ. సుశీలబాయ్, రామలక్ష్మి బాయ్, ఫైలట్ రమేష్, డేటా ఎంట్రీ ఆపరేటర్ రోజా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **గాలివీడు :** మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులచే మండల కేంద్రంలో శుక్రవారం హెచ్ఇఒ సత్యనారాయణ, డిపిఎంఒ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కుష్ఠువ్యాధి నిర్మూలనపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఇఒ సత్యనారాయణ, డిపిఎంఒ కృష్ణా రెడ్డి, నిర్మల, సిహెచ్ఒ సుబ్బలక్ష్మీ దేవి, పిహెచ్ఎన్ షమీమ్ తార, హెల్త్ సూపర్ వైజర్ కె.మహేశ్వర రెడ్డి, ఏఎన్ఎం జ్యోతి పాల్గొన్నారు. **పీలేరు :** కుష్టు వ్యాధి అంటువ్యాధి కాదని, చర్మానికి, నరాలకు సోకే అతి సామాన్యమైన వ్యాధిఅని హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య తెలిపారు. గూడరేవుల పల్లి జెడ్.పి హైస్కూల్ విద్యార్థులకు కుష్టువ్యాధి –నివారణ చర్యలపై అవగాహన నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు పౌజియ బేగం, ఉపాధ్యాయులు, పిహెచ్ఎన్ వెంకట సుబ్బమ్మ, ఏఎన్ఎం ఫామున్నిసా పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

నందలూరు మండలం విజయ సాగర్ నగర్ ఆడపూర్ గ్రామం కు చెందిన దక్షనపు రెడ్డమ్మ W/O దక్షనపు రమణయ్య అను నాయొక్క **T4177098** నంబర్ గల పాస్ పోర్ట్ 21/12/2022 తేదీన నందలూరు హైవే రోడ్డు నుంచి ఆడపూర్‌కు ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో దారి మధ్యలో నా పాస్ పోర్ట్ పడిపోయినది. కావున ఎవరికైనా దొరికినచొ కింది నెంబర్‌కి సమాచారం అందించగలరని మనవి.

ఫోన్ నెంబర్ :-7013869762

పల్లెల్లో పందుల స్వైరవిహారం

అవస్థలు పడుతున్న ప్రజలు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

పల్లెల్లో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. ఎక్కడబడితే అక్కడ తిరుగుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. పందుల గోలతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ప్రత్యేకించి కూచివారిపల్లె పంచాయతీ పరిధిలోని డిబిఎన్ పల్లె, ఊటుకూరు పంచాయతీ పరిధిలోని డిబిఎన్ పల్లెల్లో పందులు స్వైర విహారం చేస్తూ ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నాయి. మనుషులతో సమానంగా కలిసి పోయి విచ్చల విడిగా విహరిస్తున్నాయి. జనా వాసాలలో కలిసి పోయి వీరంగం సృష్టిస్తున్నాయి. ఇళ్లల్లోకి వస్తూ పరిసరాలను పాడు చేస్తున్నాయి. ఈ రెండు ప్రాంతాలలో గత ఐదారు నెలలుగా పందుల గోల మరీ విపరీతంగా పెరిగి పోయిందని స్థానికులు పేర్కొంటున్నారు. పందుల బెడదతో పరిసరాలలో ఈగలు, దోమలు ఎక్కువై అంటు వ్యాధులు, విషజ్వరాల బారిన పడే ప్రమాదం ఉంది. ఇటీవల కాలంలో మండల వ్యాప్తంగా డెంగీ కేసులు అధిక సంఖ్యలో నమోదయ్యాయి. ఏ ఆస్పత్రికి వెళ్లినా డెంగీ జ్వరాల బాధితులు పదుల సంఖ్యలో ఉంటున్నారు. అంతేకాకుండా పందులు స్వైర విహారం చేస్తూ, రోడ్ల పైన విచ్చలవిడిగా తిరుగుతూ ఊటుకూరు, కూచివారిపల్లె పంచాయతీలలో ద్విచక్ర వాహనాలలో వెళ్లే వారిని పలు మార్లు ప్రమాదాలకు గురిచేశాయి. వాటి కారణంగా ఈ గ్రామాలలో ప్రమాదానికి గురై శస్త్ర చికిత్సలు కూడా చేసుకున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. పందుల గోల నుంచి తప్పించాలంటూ గ్రామస్తులు కూచివారిపల్లె


గుంపులుగా తిరుగుతున్న పందులు

పంచాయతీ కార్యదర్శికి మొర పెట్టుకున్నా పట్టించుకోలేదని స్థానికులు చెబుతున్నారు. పందుల కారణంగా సంక్రమించే అంటువ్యాధులు, సంక్రమిత వ్యాధుల భారి నుంచి తమను కాపాడాలని పందుల గోల నుంచి పంచాయతీలను రక్షించాలని కోరుకుంటున్నారు.

సమస్యను పరిష్కరిస్తాం : ఎంపిడిఒ

మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాలముని స్వామిని వివరణ కోరగా సమస్య తన దృష్టికి రాలేదని, పంచాయతీ కార్యదర్శులతో చర్చించి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు.


మొక్కలు నాటుతున్న కళాశాల సిబ్బంది

మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షిద్దాం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.పురుషోత్తం పేర్కొన్నారు. శుక్రవారం కళాశాలలో అపోలో వైద్యశాలల అధినేత డాక్టర్ ప్రతాప్ రెడ్డి జన్మదినం సందర్భంగా కళాశాల ఆవరణములో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అపోలో ఫార్మసి సిబ్బందితో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మానవ మనుగడ వృక్షాలతోనే ఆధారపడి ఉందని, వృక్షాలను మనం రక్షిస్తే అవి మన జీవన మనుగడను రక్షిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్.ఎల్.రాజమోహన్ రెడ్డి, కె.వెంకట నరసయ్య, అపోలో ఫార్మసి సిబ్బంది ప్రవీణ్ కుమార్, ఆదిశేషారెడ్డి, ప్రసన్న కుమార్, వాసు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

పంచనామా కేంద్రం ఏర్పాటుకు చర్యలు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో పంచనామా గదిని నిర్మించేందుకు స్థలాన్ని పరిశీలించినట్లు జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని సిహెచ్‌సిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో అవస రమైన మౌళిక సదుపాయాల కల్పించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆస్పత్రిలో పంచనామా గది లేకపోవడంతో మదనపల్లి జిల్లా ఆస్పత్రికి మృతదేహాలను తరలించడం జరుగుతోందన్నారు. ఇక్కడే పంచానామా గదిని ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఉన్నతాధికారులు వచ్చి పరిశీలించిన ఉత్తర్వులు ఇచ్చిన వెంటనే పనులు చేపడుతామని ఆయన వెల్లడించారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు, సిబ్బందికి సూచించారు. నాడు–నేడు నిధుల ద్వారా ఆస్పత్రికి మహర్దశను తీసుకవచ్చాని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ అరీఫ్, ఆస్పత్రి కమిటీ మెంబర్ నక్కా మహేష్, కంచి కళ్యాణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

వేగంగా మురుగునీటి కాలువ నిర్మాణాలు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండలంలో మురుగునీటి కాలువల నిర్మాణ పనులను ముమ్మరంగా చేపడుతున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ హరినాథ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గ్రామాలలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టామనితెఇపారు. ఎంపిపి గ్రాంట్ నిధులు, గ్రామపంచాయతీ నిధులు రూ.18.5 లక్షలతో మురుగు నీటి కాలువల నిర్మాణ పనులను చేపట్టామని తెలిపారు. రూ.13.5లక్షల ఎంపిపి గ్రాంట్ నిధులతో పంచాయతీలోని పెద్దహరిజనవాడ, రెడ్డివారిపల్లి పంచాయతీలోని ఎర్రతివారిపల్లి, వెంగంవారిపల్లి పంచాయతీలోని కొత్త కొండసానివారి పల్లిలో, 5 లక్షల గ్రామపంచాయతీ నిధులతో నిమ్మనపల్లి పంచాయతీలోని నాగంవారి పల్లి, పెద్దరాజుల పల్లి లో మురుగునీటి కాలువల నిర్మాణ పనులను చేపట్టినట్లు తెలిపారు. మండలవ్యాప్తంగా స్థానిక ప్రజా ప్రతినిధులు మురుగనీటి కాలువలను వేగవంతగా చేపడతామని తెలిపారు.

నేడు ఆటో వేలం

నిమ్మనపలి : పట్టణంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులో పట్టుబడిన ఓ ఆటో ను వేలం వేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ ఫాతిమా తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. వివిధ కేసులో పట్టుబడిన ఎపి03 టిఇ 1497 నంబరు గల ఆటోను ఎస్‌పి ఆదేశాల మేరకు శనివారం ఉదయం 9.30 గంటలకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మదనపల్లి డిఎస్‌పి ఆధ్వర్యంలో వేలం పాటను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ముందుగా రూ.5వేలు డిపాజిట్ రుసుముగా కట్టి వేలం పాటలో పాల్గొ నాలని సూచించారు. వేలంపాటలో ఆటోను దక్కించుకున్న వారు అదనంగా 9శాతం జిఎస్‌టి, 9 శాతం సిజిఎస్‌టి చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.


ఇదేం ఖర్మ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్ రెడ్డి

వైసిపి అసమర్థ పాలనతో ప్రజలకు అవస్థలు

మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లె

వైసిపి ప్రభుత్వం అసమర్థపాలనతో పేద ప్రజల జీవితాలతో చెలగాటమాడుతోందని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పాలెంగొల్లపల్లి గ్రామపంచాయతీలో పాలెంఎగువపల్లె, చిన్నపోతులపల్లె, నడింపల్లె, బురుజుపల్లెలో ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చిన్న పోతులపల్లెలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అసమర్థ పాలనతో ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని అన్నారు. పెరిగిన అధిక ధరలు పేద, మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కలాడి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర బిసిసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి జయరామ, నాగేంద్ర రెడ్డి, యూనిట్ ఇన్‌ఛార్జిలు రవిశంకర్ రెడ్డి, బడుగు వాసుదేవుడు, తెలుగు యువత అధ్యక్షులు ధర్మారెడ్డి, గ్రామ అధ్యక్షులు నాగమల్లయ్య నాయుడు, మాజీ ఎంపిటిసి గంగయ్య, రామచంద్ర నాయుడు, మల్లి నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు


శిక్షణా తరగతులలో ఉత్తీర్ణులైన విద్యార్థులతో ప్రిన్సిపల్ యువరాజ్

మిట్స్ విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ

ప్రజాశక్తి-కురబలకోట

మండలంలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబిఎ రెండవ సంవత్సరము చదువుతున్న విద్యార్థులకు లేటెస్ట్ వెర్షన్ ఆఫ్ టాలీ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో 40 మంది విద్యార్థులకు 30 గంటల శిక్షణను ట్రైనర్ శ్రీనివాసులు, గుడ్‌విల్ కంప్యూటర్స్ ఆధ్వర్యంలో శిక్షణ అందించినట్లు కళాశాల ప్రిన్సిపల్ సి.యువరాజ్ తెలిపారు. శిక్షణ తరువాత పరీక్షను నిర్వహించి, విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లను అందించినట్లు ఆయన అన్నారు. 40 మంది విద్యార్థులు మంచి మార్కులతో ఉతీర్ణులైనట్లు తెలిపారు. విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఇఒ కీర్తి నాదెళ్ల, విభాగాధిపతి డాక్టర్ శ్రీమంత బసులు అభినందనలు తెలిపారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి - ముద్దనూరు

పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నాగరాజు సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని కొత్తకొట్టాల వీధిలో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో చేపట్టిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఉమామహేశ్వరరావు, జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకటరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపరిశుభ్రత వల్ల కలిగే నష్టాల గురించి వివరించాలన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఒ మహదేవ యాదవ్, ల్యాబ్ టెక్నీషియన్ జాసన్, సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

- బాలికల హక్కుల రాష్ట్ర కమిషన్ సభ్యులు లక్ష్మీదేవమ్మ

ప్రజాశక్తి-ముద్దనూరు

ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధ్యాన్యతనిచ్చి ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖ రాలను చేరుకోవాలని బాలికల హక్కుల రాష్ట్ర కమిషన్ సభ్యురాలు లక్ష్మీ దేవమ్మ కోరారు. మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆమె సందర్శించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. బాలికల ప్రగతికి సంబంధించిన అంశాలపై చర్చించారు. విద్యార్థులతో మాట్లాడుతూ కౌమార వయసులో తీసు కోవలసిన జాగ్రత్తలు, సోషల్ మీడియా పట్ల ఆకర్షితులు కాకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. బాలికలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాలోని పిల్లలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఒ ముంతా జ్‌బేగం, ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలతో రాజకీయ లబ్ధి పొందలేరు

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు

అసత్య ఆరోపణలతో రాజకీయ లబ్ధి పొందలేరని కౌన్సిలర్ వంశీధర్‌రెడ్డి తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బొందిలి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రసపుత్ర రజని దొంగనోట్ల వ్యవహారంలో ఎమ్మెల్యే రాచలమల్లు ప్రసాదరెడ్డికి ప్రమేయం ఉందని టిటిపి ఇన్‌ఛార్జి ప్రవీణ్‌రెడ్డి ఆరోపించడం అవాస్తవమన్నారు. ఇందులో టిడిపి వారు కోరినట్లు ఎమ్మెల్యే శివాలయంలో ప్రమాణం కూడా చేసినట్లు తెలిపారు. 48 గంటల్లోగా సిబిఐ విచారణ కోరాలని టిడిపి వారు అన్నారని, అంతసమయం కూడా అక్కర్లేకుండా 23గంటల్లోనే సిబిఐ చిరునామాతో సంతకం చేసిన ఎమ్మెల్యే లెటర్ ప్యాడ్‌ను పంపుతున్నామని ఆయన ప్రదర్శించారు. తమ స్వచ్ఛతకు ఇదే నిదర్శన మన్నారు. ఎవరికీ అమ్ముడు పోకుండా ఎమ్మెల్యే రాచమల్లుపై గెలిచి మీ ప్రజా బలాన్ని నిరూపించుకోవాలని వంశీధర్‌రెడ్డి ప్రవీణ్‌రెడ్డికి సవాల్ విసిరారు. సమావేశంలో కౌన్సిలర్ పిట్టా బాలాజి పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఎరువులు ఎవరైనా అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు హెచ్చరించారు. శుక్రవారం జిల్లా రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు ఇన్‌స్పెక్టర్ ఇదురుబాషా, వ్యవసాయాధికారి బాలగంగాధర్‌రెడ్డి, విజిలెన్స్ సిబ్బంది జి.గంగిరెడ్డి, సి.రమేష్, కె.నాగేశ్వర్‌రావు, కృష్ణా నాయక్, మండల వ్యవసాయ అధికారి శివశంకరరెడ్డి మండల పరిధిలో, పట్టణంలోని పలు ఎరువుల, పురుగుమందుల దుకాణాలను తనిఖీ చేశారు. శ్రీ వరసిద్ధి వినాయక సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణంలో ఎరువులు నిల్వలు, స్టాక్ రిజిస్టర్‌తో సరిచూడగా స్మార్ట్ కెమ్ కంపెనీకి సంబంధించిన డిఎపి 5 బస్తాలు తేడా రావడంతో ఆ ఎరువు అమ్మకాలను నిలుపుదల చేశారు. శ్రీ మహాలక్ష్మి పర్టిలైజర్స్ కంపెనీలో ఎరువుల నిల్వలు స్టాక్ రిజిస్టర్‌తో సరి చూడగా, ఆర్సీఎఫ్ కంపెనికి చెందిన 20 బస్తాలు 15–15–15 ఎరువులు తేడారాగా దానికి సంబంధించిన ఎరువులు అమ్మకం నిలుపుదల చేశారు.

నేడు ఎన్ఎల్ఎం కమిటీ బృందం రాక

ప్రజాశక్తి-లింగాల

మండలంలో నేషనల్ లెవెల్ మానిటరింగ్ (ఎన్ఎల్ఎం) కమిటీ బృందం శుక్రవారం పర్యటించనున్నట్లు ఎంపిడిఒ సురేంద్రనాథ్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అభివృద్ధి పనులను పరిశీలించడానికి వస్తు న్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా గునకనపల్లి, కోమనూతల, పార్నపల్లి గ్రామాల్లో ఆయా పనులను పరిశీలించనున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులు తమ నివేదికలతో హాజరుకావాలని ఎంపిడిఒ సూచించారు.


ఎరువుల దుకాణాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి దీక్షా కుమారి

ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-రామసముద్రం

మండలంలోని ఎరువులు, పురుగు మందులు దుకాణాలను వాయల్పాడు సహాయ వ్యవసాయ సంచాలకులు దీక్షా కుమారి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువులు, పురుగు మందుల డీలర్లు ఇపాస్ ద్వారానే విక్రయాలు జరపాలన్నారు. ఎంఆర్‌పి ధరలకే అమ్మకాలు జరపాలని, నోటీసు బోర్డులో స్టాక్, ధరలు ప్రతిరోజూ రాయాలన్నారు. కల్తీ లేని విత్తనాలు, పురుగు మందులను రైతులకు విక్రయించాలని సూచించారు. ప్రతి కొనుగోలుదారునికి రశీదు తప్పని సరిగా ఇవ్వాలని తెలిపారు. నిబంధనలు అతిక్రిమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి మోహన్ కుమార్, వాణిశ్రీ, చంద్రకళ,కృష్ణవేణి పాల్గొన్నారు.

క్రైం కార్నర్


స్వాధీనం చేసుకున్న దుంగలు, అరెస్టయిన నిందితులతో పోలీసులు

ఎర్రచందనం అక్రమ రవాణాలో ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి-కలికిరి

ఎర్రచందనం అక్రమంగా రవాణా చేస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ లోకేష్ రెడ్డి తెలిపారు. ఎస్‌పి హర్షవర్ధన్ రాజు ఆదేశాలు మేరకు డిఎస్‌పి శ్రీధర్ పర్యవేక్షణలో వాల్మీకిపురం ఇన్‌ఛార్జ్ సిఐ నాగేంద్ర ఆధ్వర్యంలో ఎఎస్ఐ మధుసూదనాచారి తన సిబ్బందితో శుక్రవారం కలికిరి, కలకడ రోడ్డులోని మేడుకుర్తి క్రాస్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టామని తెలిపారు. వాహనాలు తనిఖీ చేస్తుండగా తమిళనాడుకు చెందిన పదిమంది తమ వాహనాలలో ఎర్రచందనం దుంగలు రవాణా చేస్తూ తనిఖీల్లో పట్టుబడ్డారని అన్నారు. వీరిలో ఏడుమంది తప్పించుకుపోగా, ముగ్గురు నిందితులు మణి బాబు, కులంకుమార్, పొన్నుస్వామిలు పోలీసులకు పట్టు పడ్డారని తెలిపారు. వారి వద్ద నుండి స్విఫ్ట్ కారు, పల్సర్ బైకు, 55 కెజిల నాలుగు ఎర్రచందనం దుంగలు, గొడ్డలి మొనలు, మూడు సెల్‌ఫోన్లు, రూ.700 నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణాను ఛేదించిన సిఐ నాగేంద్ర, ఎస్ఐ లోకేష్ రెడ్డి, పోలీసు సిబ్బందిని ఎస్‌పి, డిఎస్‌పిలు అభినందించారు.

ఆత్మహత్యకు యత్నించిన వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించిన ఓ వృద్ధురాలు జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది. చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం కొత్తపల్లెకు చెందిన టి. సుబ్బమ్మ (70) కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ రెండురోజుల కిందట పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించింది. ఈక్రమంలో కుటులు సభ్యులు బాధితురాలిని మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేయిస్తున్నారు. గురువారం రాత్రి ఆమె పరిస్థితి విషమంగా మారడంతో మృతిచెందింది. ఈమెకు ఇద్దరు పిల్లలున్నారు. ఈ ఘటనతో బాధిత కుటుంబంలో విషాదం అలుముకుంది. ఈ మేరకు కేసునమోదు చేసినట్లు పోలీసులు చెప్పారు.

అత్తింటివారిపై కేసు నమోదు

మదనపల్లె : చంపుతామని ఫోన్లో బెదిరించిన 11 మందిపై కేసునమోదు చేసినట్లు తాలూకా సిఐ, సత్యనారాయణ చెప్పారు. మదనపల్లె మండలం కొత్తపల్లె పంచాయతీ కొత్తిండ్లకు చెందిన సుధారాణి, మాలప్రసాద్ దంపతుల మధ్య కొద్దిరోజులుగా కుటుంబ గొడవలు జరుగుతున్నాయి. బాలప్రసాద్ భార్యను వదిలేసి మరో మహిళను వివాహం చేసుకోవడంతో వీరిమధ్య వివాదం నడుస్తోంది. దీంతో ఆమె తన పుట్టినిల్లు కర్ణాటకకు వెళ్లిపోయింది. అయితే గొడవల్లో భాగంగా బాలప్రసాద్, అతని కుటుంబ సభ్యులు ఇటీవల సుధారాణికి ఫోన్ చేసి చంపుతామని బెదిరించడంతో బాధితురాలు ఫోన్లో వాయిస్ రికార్డు చేసింది. అనంతరం తాలూకా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు బాలరసాద్ సహా అతని కుటుంబరులు మరో 10 మందిపై కేసునమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

ముగ్గురు రియల్టర్లపై కేసు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రియల్ వ్యాపారంలో వచ్చిన గొడవల్లో భాగంగా చంపుతామని బెదిరించిన ముగ్గురి రియల్టర్లపై కేసునమోదు చేసినట్లు తాలూకా సిఐ సత్యనారాయణ చెప్పారు. మదనపల్లె మండలం పొన్నూటిపాళెంకు చెందిన మధుసూదన్రెడ్డి రియల్ వ్యాపారం చేస్తుండేవాడు. ఈయనకు, కర్ణాటకకు చెందిన ముగ్గురు రియల్టర్ల మధ్య ఇటీవల గొడవలు జరిగాయి. వ్యాపారంలో విభేదాలు రావడంతో గొడవ పడ్డారు. దీంతో ఆ ముగ్గురూ కలసి మధుసూదన్ ఇంటికెళ్లి ఆయనతో ఘర్షణ పెట్టుకుని చంపుతామని బెదిరించారు. బాధితుడు ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ముగ్గురు రియల్టర్లపై కేసునమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

యువతి ఆత్మహత్య

మదనపల్లె అర్బన్ : అనారోగ్యంతో బాధపడుతూ జీవితం మీద విరక్తి చెందిన ఓ యువతి పురుగులు మందుతాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కురబలకోట మండలంలో చోటుచేసుకుంది. వివ రాలు.. మండలం లోని మట్టివారిపల్లె పంచాయతీ గొడ్డిండ్లవారిపల్లెకు చెందిన మోహన కుమార్తె జికౌసల్య (17) 8వ తరగతి వరకు చదువుకుని ఇంటివద్ద వ్యవసాయ పనులు చేస్తోంది. ఈనేపథ్యంలో కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాదపడుతోంది. దీంతో జీవితం మీద విరక్తి చెంది గురువారం రాత్రి పురుగుల మందుతాగి ఇంట్లో పడిపోయింది. గమనించిన కుటుంబ సభ్యులు బాధితురాలిని జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఆమె పరిస్థితి విషమంగా మారడంతో మృతిచెందింది. ఈ ఘటనతో గడ్డిచవారిపల్లెలో విషాదం అలుముకున్నాయి. సమాచారం అందుకున్న ముదివేడు పోలీసులు ఆస్పత్రికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి ఘటనపై ఆరా తీశారు. ఆనారోగ్యంతో ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబీకులు చెప్పారు. ఈ మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్ఐ సుకుమార్ తెలిపారు.

కుక్కల దాడిలో పది గొర్రెలు మృతి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

గొర్రెల ముందపై ఊర కుక్కలు దాడి చేసి 10 గొర్రెలను చంపిన సంఘటన గురువారం రాత్రి మండలంలో జరిగింది. బాధితుని కథనం మేరకు వివరాలు గంగిరెడ్డిపల్లి పంచాయతీ ఎర్రకుంట్లవారిపల్లెకు చెందిన జి.రామస్వామి 60 గొర్రెలను మేపుకొని జీవనం సాగించేవాడు. ఇంటికి సమీపంలో గొర్రెల మందలో అర్ధరాత్రి వేళ ఊర కుక్కలు మందపై దాడి చేసి 10 గొర్రెలను చంపి వేశాయి. శుక్రవారం తెల్లవారు జామున మందలో గొర్రెలు చని పోయి ఉండటాన్ని గొర్రెల కాపరి గుర్తించి బోరున విలిపించాడు. రూ.80 వేల వరకు నష్టం వాటిల్లిందన్నారు. గ్రామపంచాయతీ అధికారులు ఊరకుక్కలను నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 4 ఫిబ్రవరి 2023
5
వైఎస్ఆర్



కర్షక కవి 'బైరపురెడ్డి'

కడప అర్బన్ : 1952లో వచ్చిన కరువు కన్నీటిగాథను 'రాయలసీమ రైతు' కావ్యాన్ని రచించిన బైరపురెడ్డి నారాయణరెడ్డి కర్షక కవి అని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య మూల మల్లి కార్జునరెడ్డి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో శుక్రవారం బైరపురెడ్డి రెడ్డినారాయణ రెడ్డి 101వ జయంతిని ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మూల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ బైరపురెడ్డి రెడ్డినారాయణరెడ్డి రాయచోటికి సమీపంలోని రెడ్డివారిపల్లెకు చెందినవారని, వ్యవసాయ కుటుంబంలో జన్మించారని తెలిపారు. ఆయన సంగమేశ్వర శతకం, తలపోతలు, రాయలసీమ రైతు అనే మూడు పద్య కావ్యాలు రచించినప్పటికీ 1952లో రాయలసీమలో వచ్చిన కరువు విషాద అనుభవాలతో రచించిన 'రాయలసీమ రైతు' ఆయన రచనల్లో మణిపూస లాంటిదని పేర్కొన్నారు.

విద్యార్థులకు వరం 'విదేశీ విద్యా దీవెన'

- జాయింట్ కలెక్టర్ సి.ఎం.సాయికాంత్ వర్మ

ప్రజాశక్తి - కడప

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'జగనన్న విదేశీ విద్యా దీవెన' పేద విద్యార్థులకు వరం లాంటిందని జెసి సి.ఎం.సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. శుక్రవారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్సు ద్వారా 'జగనన్న విదేశీ విద్యా దీవెన' పథకాన్ని లాంఛనంగా ప్రారంభించి లబ్ధి మొత్తాన్ని విద్యార్థుల ఖాతాల్లో జమచేశారు. స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుండి జిల్లా జాయింట్‌తోపాటు నగర ఉప్పర కార్పొరేషన్ చైర్ పర్సన్ రమణమ్మ, డిఆర్వో గంగాధర్ గౌడ్, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ జయప్రకాష్, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ ఈడీ హెచ్ వెంకట సుబ్బయ్య, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.వి.బ్రహ్మయ్య హాజరయ్యారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం జిల్లాకు సంబంధించి అర్హులైన 12 మంది విద్యార్థులలో మొదటి విడతగా ఐదుగురికి మంజూరైన లబ్ధి మొత్తం రూ.63,03,638 మెగా చెక్కును. విద్యార్థులు, వారి తల్లులకు అందజేశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ దేశ చరిత్రలోనే తొలిసారిగా పూర్తి స్థాయి ఫీజు రీయింబర్స్‌మెంటు పథకాన్ని విదేశీ విద్యకు కూడా సిఎం అమలు చేయడం రాష్ట్ర ప్రజల అదృష్టం అన్నారు. నిరుపేద విద్యార్థులు సైతం విదేశాల్లో ఉన్నత స్థాయి చదువులను చదివే అవకాశం ప్రభుత్వం కల్పించినందుకు లబ్ధి పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలుపుకుంటున్నామన్నారు. విదేశాల్లో పిజి స్థాయి ఉన్నత విద్యను



లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేస్తున్న జెసి సాయికాంత్‌వర్మ

అభ్యసించేందుకు పేద విద్యార్థులకు ముఖ్యమంత్రి అందిస్తున్న సువర్ణావకాశం కల్పిస్తున్నారు. ప్రతిభావంతులైన పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ, కాపు విద్యార్థులకు వైద్య విద్యతో పాటు ఎంఎస్, ఎంబిఎ తదితర ఉన్నత విద్యను అభ్యసించడానికి అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాకు చెందిన విద్యార్థులు వారికి ఇష్టమైన యూనివర్సిటీల్లో అడ్మిషన్ పొంది ఉండాలని తల్లిదండ్రుల ఆదాయం ఏడాదికి రూ. 8 లక్షల లోపు కలిగిన విద్యార్థులు జగనన్న విదేశీ విద్యాదీవెనకు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ, మైనారిటీస్, బీసీ సంక్షేమ శాఖల అధికారులు, విద్యాశాఖ అధికారులు, విదేశాల్లో అడ్మిషన్ పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.

నగర అభివృద్ధిపై అసమానతలు తగవు



మాట్లాడుతున్న ఎ. రామమోహన్

కడప అర్బన్ : నగరపాలక సంస్థ అభివృద్ధి విషయంలో అసమానతలు చూపడం సమంజసం కాదని, అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం నగర కార్యదర్శి ఎ.రామమోహన్ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని పాత బస్టాండ్‌లోని సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో సిపిఎం పార్టీ బృందం ఇటీవల కాలంలో పర్యటనలు నిర్వహించిందన్నారు. ఇందులో ప్రజలు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రధానంగా డ్రెయినేజీ సమస్య తీవ్రంగా ఉందని, దాన్ని పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని డిమాండ్ చేశారు. లోహియా నగర్ ప్రాంతంలో ఉన్న అహమ్మదీయ నగర్‌లో ప్రజానీకం మంచినీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను పరిష్కారం చేసేందుకు నగరపాలక సంస్థ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నగర అభివృద్ధికి సిపిఎం వ్యతిరేకం కాదని, ఆ పేరుతో పేదల ఇళ్లు కూల్చివేశారని, వారందరికీ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మాసాపేటతో పాటు అనేక ప్రాంతాల్లో పేదల ఇళ్లను కూల్చివేసి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు పరిహారం, ఆర్థిక సాయం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారని విమర్శించారు. నగర శివారు ప్రాంతంలో ఉన్న పేదల కాలనీలో ఎలాంటి అభివృద్ధి జరగడంలేదని విమర్శించారు. తక్షణమే డిప్యూటీ సీఎం జోక్యం చేసుకుని శివారు ప్రాంతాల్లో పేదల నివాసం ఉన్న కాలనీలో రోడ్లు, డ్రెయినేజీ సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి.చంద్రారెడ్డి, నగర కమిటీ సభ్యుడు ఓబులేసు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో జిల్లా జడ్జి తనిఖీ

కడప : ప్రభుత్వ బాలుర వసతి, ప్రభుత్వ పరిశీలన గృహాలను శుక్రవారం సీనియర్ సివిల్ జడ్జి, ఎస్. కవిత పరిశీలించారు. అక్కడ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. పిల్లలకు అందుకున్న వసతి సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లను పరిశీలించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కోసం స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015 వివరించారు. పిల్లల పట్ల ఎప్పటికప్పుడూ తగు జాగ్రత్త వహించాలని ఆదేశించారు. ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. కార్యక్రమంలో వసతి గృహం సూపరింటెండెంట్, పిల్లలు పాల్గొన్నారు.

సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

చెన్నూరు : ఇటీవల కాలంలో చోరీలు అధికమయ్యాయని నియంత్రణకు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ చెన్నూరులోని దుకాణాలు, వాణిజ్య సముదాయాల్లో సిసి కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. తద్వారా చోరీలు అరికట్టేందుకు అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. త్వరగా దొంగలను గుర్తించేందుకు, పట్టుకునేందుకు వీలవుతుందని ఆయన అన్నారు. ప్రతి దుకాణ సముదాయ యజమానులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అందు సంబంధించిన యజమానులకు నోటీసు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

కెవికెలో పుట్టగొడుగులపై శిక్షణ

చింతకొమ్మదిన్నె : స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో పుట్టగొడుగుల పెంపకంపై రెండు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ శిల్పకళ తెలిపారు. శుక్రవారం శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ పుట్టగొడుగులు మంచి శాకాహారమైన ఆహారమని, రాబోవు రోజులో వీటికి మంచి డిమాండ్ ఉంటుందని చెప్పారు. సూప్స్ లాగా, మసాలా పౌడర్, ఊరగాయ కూడా పెట్టవచ్చని ఆమె తెలియజేశారు. కెవికె సమన్వయకర్త వీరయ్య మాట్లాడుతూ పాల పుట్టగొడుగులు, ముత్యపు చిప్ప పుట్ట గొడుగులపై దాదాపు 20 మందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కెవికె కేంద్రం నుంచి చాలామంది శిక్షణ పొంది పుట్టగొడుగుల పెంపకం ఒక కుటీర పరిశ్రమలగా పెట్టి మంచి లాభాలు గడిస్తున్నారని, చెప్పారు. రైతులు ఇంకా ఇటువంటి కుటిర పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలని ఆకాంక్షించారు. పుట్టగొడుగుల పెంపకం చాలా తక్కువ ఖర్చుతో చేయవచ్చునని తెలిపారు. శిక్షణ తీసుకున్న రైతు సోదరులందరికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు కార్యక్రమంలో ఆత్మ ఏపీడీ పద్మలత పాల్గొన్నారు.

నేడు జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు

కడప అర్బన్ : జిల్లాస్థాయి పురుషుల వాలీబాల్ టోర్నమెంట్‌ను నగరంలోని డిఎస్ఎ స్టేడియంలో శనివారం నిర్వహించనున్నట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కె. మణికంఠ ఒక ప్రకటన తెలిపారు. జిల్లాలోని యువతను, క్రీడాకారులను ప్రోత్సహించాలన్న సదుద్దేశంతో వివిధ రకాల క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడలు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడలను, గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఇటీవల నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లాలోని పలు ప్రాంతాలలో తాలూకా స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలను నిర్వహించామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎందరో ప్రతిభ కలిగిన వాలీబాల్ క్రీడాకారులు ఉన్నారన్నారని పేర్కొన్నారు. బ్లాక్ స్థాయిలో నిర్వహించిన వాలీబాల్ పోటీలలో పలు టీమ్ లు అత్యంత ప్రతిభ కనబరచాయన్నారని తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించనున్న వాలీబాల్ పోటీలను ఆసక్తి కలిగిన వాలీబాల్ క్రీడా బృందాలు, క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఉమ్మడి వైఎస్ఆర్ కడప జిల్లా నుంచి ఎవరైనా కూడా ఈ వాలీబాల్ పోటీలలో పాల్గొనవచ్చని తెలిపారు. విజేతలకు ప్రశంసా పత్రంతో పాటు బహుమతులను కూడా అందజేయనున్నామని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 9398391912 నంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

సిపిఎస్ రద్దు చేయకపోతే మరో ఉద్యమం

- ఒపిఎస్ సాధన దీక్షలో ఎస్టీయు నాయకుల పునరుద్ఘాటన

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్యత్‌ను రోడ్డుపాలు చేసే సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను అమలు చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎల్.సాయి శ్రీనివాస్, హెచ్.తిమ్మన్న స్పష్టం చేశారు. ఎస్టీయు ఎపి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట 'ఓపియస్ సాధన దీక్ష' నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 ఏళ్లు పైబడి ప్రజలకు, ప్రభుత్వానికి సేవ చేసి, ఉద్యోగ విరమణ అనంతరం సర్వీసులో ఉండగా మరణించిన సందర్భంలో ఏ విధమైన భద్రత కానీ, భరోసా కానీ లేకుండా చేసిన సిపిఎస్‌ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి, అప్పటి ప్రతిపక్షనేత హోదాలో అధికారంలోకి వచ్చిన వారంలోనే ఓపిఎస్ ను పునరుద్ధరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారని చెప్పారు. ఇప్పుడేమో కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాధన దీక్షకు సంఘీభావంగా విచ్చేసిన పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజులు మాట్లాడుతూ మన కంటే తక్కువ బడ్జెట్ ఉండే ఎలాంటి హామీ ఇవ్వని రాజస్థాన్, ఛత్తీస్ గఢ్,పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలు సిపిఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తుంటే, స్పష్టమైన హామీ ఇచ్చిన మన ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాన్ని మోసగించే రీతిలో ఉండడం తగదన్నారు. అన్ని స్థాయిల్లో ప్రాతినిధ్యాలు, పోరాటాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం విచారకరమన్నారు. విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ పాఠశాలల సందర్శనల పేరుతో ఉపాధ్యాయులను భయాందోళనలకు గురిచేస్తూ, వారిని మానసికంగా వేధించడం మానుకోవాలన్నారు. వచ్చే బడ్జెట్ సమావేశాలలోనే సిపియస్ రద్దు బిల్లు ప్రవేశపెట్టాలన్నారు. లేని పక్షంలో ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపట్టడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రఘునాథరెడ్డి, బాలగంగి దీక్షలో కూర్చొని, మధ్యాహ్నం నిమ్మరసంతో విరమించారు.

అప్పులబాధతో ఎఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య



చింతకొమ్మదిన్నె : అప్పులబాధ తాళలేక ఎఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఇన్‌ఛార్జి ఎస్ఐ రాజరాజేశ్వర్‌రెడ్డి కథనం మేరకు.. చింతకొమ్మడిన్నె ప్రొఫెసర్ కాలనీకి చెందిన బోనాసి పిచ్చయ్య కుమారుడు బోనాసి రామకృష్ణ (31) 2013లో ఎఆర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఇతనికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. బ్యాంకులో రూ. 45 లక్షలు రుణం తీసుకుని ఆరు నెలల కిందట కొత్త ఇల్లు కొనుగోలు చేశారు. బయట వ్యక్తుల వద్ద నుంచి మరో రూ.15 లక్షలు అప్పు చేశారు. అప్పులు ఇచ్చిన వారి నుంచి ఒత్తిడి అధికమవ్వడంతో శుక్రవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో ఇంట్లోని ఓ గదిలో ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసు కున్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


భూ సర్వేకు సహకరించాలి

ప్రజాశక్తి-చెన్నూరు

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ సర్వేకు రైతులు సహకరించాలని మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎర్ర సాని మోహన రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పరపల్లె పంచాయతీలోని దుగ్గనపల్లి గ్రామపొలాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి భూ సర్వే సంబంధించిన డ్రోనును ప్రారంభించారు, సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుగ్గనపల్లె గ్రామ పొలాల్లో 1457.79 వ్యవసాయ భూమికి సంబంధించి డ్రోన్ ద్వారా సర్వే చేస్తారని చెప్పారు. రీ సర్వే ద్వారా గ్రామాల్లో నెలకొని ఉన్న భూ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. కార్యక్రమంలో శ్రీ లక్ష్మి, త్రిలోకనాథ్ రెడ్డి, అధికారులు సర్వేయర్ సోమశేఖర్, విలేజ్ సర్వే శివారెడ్డి, వీఆర్వో వెంకటసుబ్బయ్య, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు

విద్యాసాగర్ ఆస్పత్రిలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - కడప అర్బన్



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ విద్యాసాగర్‌రెడ్డి

విద్యాసాగర్ ఆర్థోపెడిక్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో డాక్టర్ విద్యా సాగర్‌రెడ్డి శుక్రవారం తిప్పి రాజు పల్లెలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మోకాళ్ళ నొప్పులతో బాధ పడుతున్న వారిని పరీక్షించారు. అవసరమైన వారికి ఉచితంగా ఎక్స్‌రే తీసి వారి సమస్యను వివరించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ మోకాళ్ల నొప్పి ఉన్నవారికి అతి సులువుగా కోత లేకుండా శాస్త్ర చికిత్స చేస్తున్నామని పేర్కొన్నారు. అత్యాధునిక వైద్య పరికరాలతో నూతన భవనంలో విద్యాసాగర్ ఆస్పత్రిలో వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. శాస్త్ర చికిత్స అవసరమైన వారు తమ ఆసుపత్రిలో సంప్రదించాలని కోరారు. వీరబల్లి రెడ్డి, మల్లేశ్వర రెడ్డి, ద్వారకా రెడ్డి, సుబ్బారెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

జిల్లా ఫ్లెక్సీ ప్రింటింగ్ ఓనర్స్‌అసోసియేషన్ ఏర్పాటు

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని హరిత హోటల్‌లో శుక్రవారం ఆంధ్ర ప్రదేశ్ ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కడప జిల్లా ఫ్లెక్స్ ప్రింటింగ్ ఓనర్స్ వారి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించారు. అనంతరం అసోసియేషన్ ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా మదన్ డిజిటల్స్ ఓనర్ మదన్, ఉపాధ్యక్షుడిగా సిటీ గ్రాఫిక్స్ ఓనర్ రఫీ, ప్రధాన కార్యదర్శిగా గౌతమ్, డిజిటల్స్ రవి, కోశాధికారిగా సురేష్, డిజిటల్స్ ఓనర్ సురేష్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తమ హక్కుల కోసం, సమస్యల కోసం పోరాడుతామని అన్నారు.

బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

- శ్రద్ధగా చదివితే లక్ష్యాన్ని సాధించవచ్చు
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి

ప్రజాశక్తి - ముద్దనూరు



సభలో మాట్లాడుతున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి

విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళికబద్ధంగా ఇష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధించి ఉన్నత స్థానంలో నిలుస్తారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సిఎస్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలకు విచ్చేశారు. ముద్దనూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ సరళ, వైసిపి మండల కన్వీనర్ శ్రీధర్ రెడ్డి ఆయన్ను శాలువాతో సనామనించి పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల తరగతి గదులను పరిశీలించారు. పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠాలు శ్రద్ధగా విని క్రమశిక్షణతో చదవాలని చెప్పారు. ప్రణాళికబద్ధంగా చదివి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. కష్టపడే మనస్తత్వం కలిగి ఉండాలని పేర్కొన్నారు. ప్రపంచంలో పోటీపడే స్థాయికి విద్యార్థులు రాణించాలన్నారు. ఆంగ్లంలో పట్టు సాధించేందుకు 8వ తరగతి నుంచే ఇంగ్లీష్ పేపర్ చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరం అన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు కార్పొరేట్ స్థాయిలో వసతులు కల్పిస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యారంగానికి ప్రాధాన్యతనిచ్చి విద్యార్థుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని, దేశంలో ఎక్కడా ఇలాంటి సంక్షేమ పథకాలు ఇవ్వలేదని పేర్కొన్నారు. విద్యార్థులకు డిజిటల్ విద్యా బోధన చేసేందుకు రూ. 600కోట్లతో 6 లక్షల ట్యాబులు పంపిణీ చేసిందన్నారు. పాఠాలు నేర్పిన పాఠశాలకు గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. విద్యాభ్యాసం రోజుల్లో చిన్ననాటి జ్ఞాపకాలను అనుభవాలను గుర్తు చేసుకుని పిల్లలతో పంచుకున్నారు. కలెక్టర్ విజయ రామరాజు మాట్లాడుతూ సిఎస్ ఈ పాఠశాలలో చదువుకుని రాష్ట్రంలో అత్యున్నతమైన స్థానంలో ఉన్నారన్నారు. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని చదివితే విజయం సాధించవచ్చన్నారు. విద్యను అభ్యసించిన పాఠశాలకు చేయూత నిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. పాఠశాలకు వాచ్ మెన్ లేరని, మైదానం ఎత్తు పెంచేలా చర్యలు తీసుకోవాలని సిబ్బంది సిఎస్, కలెక్టర్లను కోరారు. అనంతరం జవహర్‌రెడ్డి స్నేహితుడు, విశ్రాంత ఉపాధ్యాయులు నారాయణరెడ్డి స్వగృహంలో విద్యార్థులతో కలిశారు. కార్యక్రమంలో ఎస్‌పి అన్బు రాజన్, కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి ప్రభాకర్ రెడ్డి, జడ్‌పి సిఇఒ సుధాకర్‌రెడ్డి డిఇఒ దేవరాజ్, ఆర్‌డిఒ శ్రీనివాసులు, డిఎస్‌పి నాగరాజు, మాజీ ఎంపిపి మునిరాజా రెడ్డి పాల్గొన్నారు.

జవహర్ రెడ్డికి ఘన స్వాగతం

ప్రజాశక్తి పులివెందుల రూరల్: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్. జవహర్ రెడ్డికి శుక్రవారం పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం భాను కోటలో అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కడప ఎంపీ అవినాష్ రెడ్డి, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు శాసనసభ్యులు ప్రసాద్ రెడ్డి సుధీర్ రెడ్డి, కలెక్టర్ విజయరామరాజు, జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ, ఎస్పీ,ఆర్డీవో వెంకటేశు పాడ ప్రత్యేక అధికారి అనిల్ కుమార్ రెడ్డి, దేవాదాయ శాఖ సహాయక కమిషనర్ శంకర్ బాలాజీ లతో పాటు వివిధ శాఖల ఘన స్వాగతం పలికారు. అనంతరం పురోహితులు పూర్ణకుంభంతో ఆలయంలోకి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భానుకోటలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నాలుగు కోట్ల రూపాయలతో నిర్మించిన శివాలయాన్ని వారు ప్రారంభించారు. **తల్లిదండ్రులకు నివాళి..** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె ఎస్ జవహర్ రెడ్డి శుక్రవారం సింహాద్రి మండలంలోని శవారిపల్లెలో తన తల్లిదండ్రుల సమాధుల వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మండలంలోని హిమ కుంట్ల గ్రామాన్ని చేరుకొని తన సోదరి బావలతో కాసేపు ముచ్చటించి యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎన్జీవో నాయకులు ఆయనను శాలువతో ఘనంగా సన్మానించారు, ప్రజల వినతలను స్వీకరించారు. వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం ఆయన ముద్దారుపేటకు బయలుదేరి వెళ్లారు.

సిఎస్‌ను కలిసిన ఎన్జీవో నాయకులు

కడప అర్బన్ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి కడపకు వచ్చిన సందర్భంగా ఆర్ అండ్ బి అతిథి గృహం లో శుక్రవారం ఎపి ఎన్‌జిఒ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు, కార్యదర్శి డి. రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు టి. శ్రీనివాసులు, సిటీ అధ్యక్షులు కె. చిన్నయ్య, కార్యదర్శి శైలేశ్వర్ రెడ్డి, కోశాధికారి నాగార్జున, నాయకులు పద్మనాభం, రాజు పాల్గొన్నారు.

వివేకా హత్య కేసులో సిబిఐ నిగ్గుతేల్చాలి

వైసిపి జిల్లా అధ్యక్షులు కె .సురేష్ బాబు

ప్రజాశక్తి - కడప

మాజీ మంత్రి వై.ఎస్. వివేకా హత్య కేసులో సిబిఐ నిగ్గు తేల్చాలని వైసిపి జిల్లా అధ్యక్షులు కె. సురేష్ బాబు అన్నారు. ముందు నుంచి వివేకా హత్య కేసు పై సిబిఐ దర్యాప్తు చేయాలని వైసిపి డిమాండ్ చేసిందన్న విషయాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు ఎల్లో మీడియా మరిచిపోయారా అని ప్రశ్నించారు. వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. శుక్రవారం నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వాస్తవాలను తేల్చి నిజాలు బయటకు రావాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కూడా కోరారు అన్నారు. త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని సిబిఐని కోరుతున్నామని అన్నారు. హత్య జరిగిన సమయంలో అప్పటి ఇంటలిజెన్స్ డిజి ఏబీ వెంకటేశ్వరరావు కేసు తప్పుదోవ పట్టించారు అన్నారు. లోకేష్ చేస్తున్న పాదయాత్రలో జనాలు లేక పచ్చ మీడియా అనవసర వార్తలు రాస్తున్నాయని ఆరోపించారు. వాస్తవాలు చెప్పకుండా ప్రజలకు అవాస్తవాలు చెప్పడం హాస్యాస్పదం అని పేర్కొన్నారు. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి విచారణకు సహకరిస్తున్నా విచారణ భయం అంటూ ఎల్లో మీడియా కథనాలు రాస్తున్నాయని, ఇది సరైనది కాదని అన్నారు. సమావేశంలో వైసిపి నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, రామ లక్ష్మణరెడ్డి, కిరణ్, సుబ్బారెడ్డి, నాయక్, ఎల్లారెడ్డి, మాధవరెడ్డి, మనోజ్ కుమార్, చక్రధర్ పాల్గొన్నారు.

శతాబ్దపు నైపుణ్యాలపై అవగాహన

ప్రజాశక్తి -వల్లూరు

శతాబ్దపు నైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహన అవసరమని ఎస్‌సిఎఆర్‌టి జిల్లా మేనేజర్ లక్ష్మీనరసింహుడు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఎస్‌సిఇఆర్‌టి, సమగ్ర శిక్ష సంయుక్త ఆధ్వర్యంలో 9వ తరగతి విద్యార్థులకు 21 శతాబ్దపు నైపుణ్యాల గురించి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవస్థాపక మనస్తత్వమును అభివృద్ధి చేయాలన్నారు. విద్యార్థులకు మార్చిలో నిర్వహించబోయే ప్రాజెక్ట్ ఎక్స్పో గురించి అవగాహన కల్పించారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఎం.సురేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు శతాబ్దాల గురించి తెలుసుకోవడం వల్ల వ్యవస్థాపకత ఆకాంక్ష, అత్యుత్తమ సామర్థ్యాలను పెంచడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎల్. గాయత్రి, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.


కళాతపస్వీకి సిపిఎం సంతాపం

ప్రజాశక్తి - కడప అర్బన్

సినీ దర్శకుడు కె.విశ్వనాథ్ మృతి పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)కడప జిల్లా కమిటీ సంతాపం వ్యక్తం చేసిందని అన్ని జిల్లా కమిటీ సభ్యుడు కామనురు.శ్రీనువాసులురెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. ఒక స్టూడియోలో సౌండ్ రికార్డు ఆర్టిస్టుగా సినీ జీవితం ప్రారంభించిన ఆయన దర్శకుడిగా సామాజిక సంస్కరణల ఆవశ్యకతపై అనేక మంచి చిత్రాలు అందించారని పేర్కొన్నారు.కళా తపస్వి , ప్రఖ్యాత దర్శకుడు, దాదాపు 30 తెలుగు, తమిళ సినిమాల్లో నటించారన్నారు. దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత ఆయన చిత్రాలలో తెలుగు సంస్కృతి ప్రతిబింబిస్తుందని తెలిపారు. ఆయన మరణం సినీ రంగానికి తీరని లోటని పేర్కొన్నారు.

కర్ణాటక సిఎంకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి- కడప అర్బన్



కర్ణాటక ముఖ్యమంత్రితో చవల ముడిశంకర్

కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజు బొమ్మైని టిడిపి సీనియర్ నాయకుడు, ఎన్టీఆర్ కల్చరల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చవల ముడి శంకర్ శుక్రవారం కర్ణాటకలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారకరత్న కి కర్ణాటక ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలు అభినందనీయమన్నారు. చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి మేరకు కర్ణాటక ముఖ్యమంత్రి స్పందించి ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సుధాకర్‌ని ఆసుపత్రికి పంపించడం హర్షణీయమన్నారు. కర్ణాటక సీఎంకు కృతజ్ఞతలు తెలియజేశారు. కె. నారాయణ హృదయాలయ ఆసుపత్రిలో ఉన్న నందమూరి తారకరత్నను పరామర్శించినట్లు పేర్కొన్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

అంతర్రాష్ట్ర నేరస్థుడు అరెస్టు

ప్రజాశక్తి-కడప అర్బన్

ఆధార్ ఫింగర్ ప్రింట్స్‌తో కోట్ల రూపాయలు కొల్లగొట్టిన ఉత్తప్రదేశ్ కు చెందిన అంతర్రాష్ట్ర నేరస్థుడు శేష నాథ్ విశ్వకర్మ అలియాస్ శేష్ నాథ్ శర్మ అనే నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎస్‌పి కె.కె.ఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. శుక్రవారం పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ జిల్లా పోలీసులు ఆధార్ కార్డుకు అనుసంధానంగా ఉన్న వేలి ముద్రలను క్లోనింగ్ చేసి ప్రపంచ బ్యాంక్ అకౌంట్ నుంచి వారికి తెలి యకుండా నగదు కాజేస్తున్న అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్ల ముఠాను రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా అరెస్టు చేశామని చెప్పారు. అంతర్ రాష్ట్ర సైబర్ నేరస్థుడు ఆధార్ ఆధారిత సమాచార దుర్వియోగం కేసులో ఉత్తప్రదేశ్‌కు చెందిన శేషనాథ్ విశ్వకర్మను అరెస్టు చేశామని పేర్కొన్నారు. ప్రత్యేక పోలీస్ టీమ్ మరో ఇద్దరు ముఠా సభ్యులను ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం లో అరెస్టు చేసి జిల్లా కు తీసుకు వస్తున్నట్లు తెలిపారు. దేశంలోని పలు రాష్ట్రాలలో సుమారు 440 మంది వేలి ముద్రలను తయారు చేసి బ్యాంకు ఖాతాలోని నగదు కేటుగాళ్లు లూటీ చేశారన్నారు. బ్యాంకు కస్టమర్ సర్వీస్ పాయింట్ (సిఎస్‌పి) అనుమతి తీసుకుని మోసాలకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైందని పేర్కొన్నారు. నిందితులపై దేశా వ్యాప్తంగా ఎన్‌సిఆర్‌పి పోర్టల్ లో 308 ఫిర్యాదులు, 128 ఎఫ్ఐ ఆర్‌లు నమోదయ్యాయని చెప్పారు. మూడు హెచ్ డిఎఫ్‌సి బ్యాంకు ఖాతాల ద్వారా మోసానికి పాల్పడ్డారని చెప్పారు. నిందితుడి వద్ద నుంచి ఐజిఆర్‌ఎస్ పోర్టల్ నుంచి డౌన్లోడ్ చేసిన ఒక లక్ష ఆధార్ నంబర్లు, లక్ష వేలి ముద్రలు ఉన్న హార్డ్ డిస్క్, స్కానర్, రెండు సెల్ ఫోన్లు, ఫింగర్ ప్రింట్స్ డివైస్, ఒక మానిటర్ స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు. జిల్లాలో ఇంకా ఎవరైనా బాధితులు ఉంటే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని కోరారు. ప్రజలందరూ తమ ఆధార్ కార్డుల బయోమెట్రిక్ లాక్ లేదా తగు భద్రత చర్యలు తీసుకోవాలని చెప్పారు. కేసును చేదించిన అదనపు ఎస్పీ (అడ్మిన్) తుషార్ డూడి పర్యవేక్షణలో కేసు చేధించిన ఫ్యాక్షన్ జోన్ డిఎస్పీ చెంచుబాబు, సైబర్ క్రైమ్ సీ.ఐ శ్రీధర్ నాయుడు, చిన్న చౌక్ సీ.ఐ శ్రీరామ్ శ్రీనివాస్, ఎస్సైలు మధు మల్లేశ్వర్ రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, రవి కుమార్, శ్రీనివాస్, సిబ్బంది ని అభినందించారు.

కుష్టు వ్యాధిపై అవగాహన

ప్రజాశక్తి -కలసపాడు

పిహెచ్‌సి డాక్టర్ శైలజ ఆధ్వర్యంలో స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో కుష్టువ్యాధిపై అవగాహన కార్యాక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో కుష్టు వ్యాధి కేసులు చాలావరకు తగ్గాయని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాధి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయని చెప్పారు. కార్యక్రమంలో సిహెచ్ఒ ఎం. దుర్గ, ఎంపిహెచ్ఇఒ ఖాదర్ బాషా, జ.వెంకట సుబ్బమ్మ , ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

సంకల్ప దీక్షలో కడప యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పున రుద్ధరించాలని డిమా ండ్ చేస్తూ కృష్ణా జిల్లా గన్నవరంలోని ధ ర్నస్థలిలో జరుగుతున్న సిపిఎస్ సంకల్ప దీక్ష శిబిరాన్ని పోలీసులు భగ్నం చేసి, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులను అరెస్టు చేయ డాన్ని తీవ్రంగా ఖండిస్తూ పిడిఎఫ్ ఎమ్మెల్సీలు విఠపు బాలసుబ్రహ్మణ్యం, కె.లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావు విజయవాడలోని యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో దీక్షకు దిగారు. వీరితో పాటు కడప జిల్లాకు చెందిన యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు, అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.జాబీర్ దీక్షలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కడప జిల్లా సిపిఎస్ కన్వీనర్ సి.సుదర్శన్, కమలాపురం మండల ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, జిల్లాకౌన్సిల్ సభ్యులు కె.గంగయ్య, ఎస్.చెన్నయ్య, టి.పెంచలయ్య, ఎం. బాబు అన్నమయ్య జిల్లా సిపిఎస్ కన్వీనర్ సి.విరమణమూర్తి పాల్గొన్నారు.



విజయవాడ దీక్షలో యుటిఎఫ్ జిల్లా నాయకులు

పౌర సమాచార బోర్డు ఏర్పాటు
- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల
సెక్షన్ 5(1), (2) ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పౌర సమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి, అప్పీలేట్ అథారిటీ పేర్లు, హోదా, ఫోన్ నెంబర్లు, కార్యాలయ చిరునామాతో స్థానిక భాషలో శుక్రవారం నగర పంచాయతీ కార్యాలయంలో అధికారులు బోర్డులు ఏర్పాటు చేశారు. ఇటీవల 'ప్రజాశక్తి' దినపత్రికలో 'కనిపించని పౌర సమాచార బోర్డు' అనే శీర్షిక కథనం వెలువడింది. ఇందుకు నగర పంచాయతీ అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా స్థానికులు 'ప్రజాశక్తి' దినపత్రికకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.


పౌర సమాచారం బోర్డును ఏర్పాటు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

సిఎం జగన్ అభివృద్ధి నిరోధకుడు
- పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె
ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి నిరోధకుడు, రాయలసీమ ద్రోహి అని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి విమర్శించారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కడప-రాయచోటి-మదనపల్లి-బెంగళూరు బ్రాడ్‌గేజ్ రైలు మార్గం వద్దని వాటికి బదులు ముద్దనూరు-పులివెందుల-ముదిగుబ్బ నూతన రైల్వే లైన్ మంజూరు చేయమని ముఖ్యమంత్రి కేంద్రానికి లేఖ రాయడం శోచనీయమన్నారు. ముఖ్యమంత్రి తరపున కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కేంద్ర రైల్వే మంత్రికి లేఖ ఇవ్వడం దురదృష్టకరమని తెలిపారు. చేతనైతే ఇప్పటికే మంజూరైన కడప-రాయచోటి-బెంగళూరు రైలు మార్గాన్ని పూర్తి చేసి, కొత్త రైలు మార్గాన్ని మంజూరు చేయమని అడగవచ్చు గానీ.. మంజూరైన రైలు మార్గాన్ని వద్దనడం సమంజసం కాదన్నారు.

నేడు అన్నవరంలో సచివాలయ భవనం ప్రారంభం

ప్రజాశక్తి - చాపాడు
మండల పరిధిలోని అన్నవరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సచివాలయ భవనాన్ని శనివారం ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి ప్రారంభించనున్నట్లు ఎంపిపి టి.లక్ష్మయ్య తెలిపారు. గ్రామంలో గడపగడపకు మనప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించి, అనంతరం సచివాలయ భవన ప్రారంభ కార్యక్రమం ఉంటుందన్నారు. మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు రావాలని కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.

పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి - ముద్దనూరు
పరిసరాల శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నాగరాజు సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని కొత్తకోట్టాల వీధిలో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో చేపట్టిన డ్రైడే కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఉమామహేశ్వరరావు, జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకటరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమల వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో సిహెచ్ఒ మహదేవ యాదవ్, ల్యాబ్ టెక్నీషియన్ జాసన్, సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి
- బాలికల హక్కుల రాష్ట్ర కమిషన్ సభ్యులు లక్ష్మీదేవమ్మ

ముద్దనూరు : ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యతనిచ్చి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని బాలికల హక్కుల రాష్ట్ర కమిషన్ సభ్యులు లక్ష్మీ దేవమ్మ కోరారు. మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆమె సందర్శించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. బాలికల ప్రగతికి సంబంధించిన అంశాలపై చర్చించారు. విద్యార్థులతో మాట్లాడుతూ కౌమార వయస్సులో తీసుకోవలసిన జాగ్రత్తలు, సోషల్ మీడియా పట్ల ఆకర్షితులు కాకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. బాలికలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాలోని పిల్లలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఎంఇఒ, ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలతో రాజకీయ లబ్ధి పొందలేరు

ప్రొద్దుటూరు : అసత్య ఆరోపణలతో రాజకీయ లబ్ధి పొందలేరని కౌన్సిలర్ వంశీధర్‌రెడ్డి తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బొంబిలి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రసపుత్ర రజని దొంగనోట్ల వ్యవహారంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి ప్రమేయం ఉందని టిడిపి ప్రవీణ్‌రెడ్డి ఆరోపించడం అవాస్తవమన్నారు. ఇందులో టిడిపి వారు కోరినట్లు ఎమ్మెల్యే శివాలయంలో ప్రమాణం కూడా చేసినట్లు తెలిపారు. 48 గంటల్లోగా సిబిఐ విచారణ కోరాలని టిడిపి వారు అన్నారని, అంతసమయం కూడా అక్కర్లేదంటూ 23గంటల్లోనే సిబిఐ చిరునామాతో సంతకం చేసిన ఎమ్మెల్యే లెటర్ ప్యాడ్‌ను పంపుతున్నామని అన్నారు. ఎమ్మెల్యే రాచమల్లుపై గెలిచి మీ ప్రజా బలాన్ని నిరూపించుకోవాలని వంశీధర్‌రెడ్డి ప్రవీణ్‌రెడ్డికి సవాల్ విసిరారు. సమావేశంలో కౌన్సిలర్ పెట్లా బాలాజీ పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : ఎరువులు ఎవరైనా అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు హెచ్చరించారు. శుక్రవారం జిల్లా రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు ఇన్‌స్పెక్టర్ జయరుద్రుడు, వ్యవసాయాధికారి బాలగంగాధర్‌రెడ్డి, విజిలెన్స్ సిబ్బంది జి.గంగిరెడ్డి, సి.రమేష్, శ్రీ.నాగేశ్వరరావు, కృష్ణా నాయక్, మండల వ్యవసాయ అధికారి శివశంకర్‌రెడ్డి మండల పరిధిలో, పట్టణంలోని పలు ఎరువుల, పురుగుమందుల దుకాణాలను తనిఖీ చేశారు. శ్రీ వరసిద్ధి వినాయక సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణంలో ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్‌తో సరిచూడగా స్టాక్ తేడా రావడంతో ఆ ఎరువు అమ్మకాలను నిలుపుదల చేశారు. శ్రీ మహాలక్ష్మి ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణంలో ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్‌తో సరిచూడగా స్టాక్ తేడా రావడంతో సంబంధిత ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేశారు. రూ.15-15-15 ఎరువుల అమ్మకాలు నిలుపుదల చేశారు.

బావిలో దూకి వృద్ధురాలు ఆత్మహత్య

చింతకొమ్మదిన్నె : చింతకొమ్మదిన్నె గ్రామానికి చెందిన గజ్జల గోపాల్‌రెడ్డి భార్య గజ్జల సరస్వతి(70) మనస్తాపంతో శుక్రవారం బావిలో పడి మృతి చెందింది. ఆమె కొన్నేళ్లుగా క్యాన్సర్ వ్యాధితో గ్రామంలో ఒంటరిగా నివాసం ఉండేది. ఆమె పిల్లలు ఉద్యోగరీత్యా బెంగళూరులో ఉంటున్నారు. క్యాన్సర్ వ్యాధికి చికిత్స తీసుకుంటోంది. క్యాన్సర్ వ్యాధితో ఆమె ఆత్మహత్య చేసుకుందని ప్రాథమికంగా తెలిసిందని ఇన్‌ఛార్జి ఎస్ఐ రాజారెడ్డి తెలిపారు. మృతురాలి కుమారుడు గజ్జల మనోహర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నామన్నారు.

ఎర్రగుంట్లలో చోరీ..

ఎర్రగుంట్ల : పట్టణ పరిధిలోని పుష్పగిరి మార్గంలో లక్ష్మీనారాయణ ఇంట్లో శుక్రవారం చోరీ జరిగినట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. లక్ష్మీనారాయణ పని నిమిత్తం గురువారం బయటికి వెళ్లడంతో అతని భార్య లక్ష్మీదేవి పక్కనే ఉన్న అమ్మగారింట్లోకి వెళ్లింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో దుండగులు ప్రధాన వాకిలి నిప్పు పెట్టడంతో వాకిలి కాలిపోయింది. తర్వాత వారు లోపలికి వెళ్లి బీరువాను పగులగొట్టి అందులోని ఏడు గ్రాముల కమ్మలు, ఉంగరాలను తీసుకెళ్లారని తెలిపారు. విషయం తెలిసిన వెంటనే సంఘటనాస్థలానికి పోలీసులు చేరుకున్నారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌ను పిలిపించి ఆధారాలు సేకరించారు. లక్ష్మీనారాయణ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వీధి కుక్కలకు అంతుచిక్కని వ్యాధి


ప్రజాశక్తి-ఎర్రగుంట్ల
అంతుచిక్కని వైరస్ సోకి పట్టణంలో వీధి కుక్కలు చనిపోతున్నాయి. వారం రోజులుగా కడప రోడ్డులోని పలు కుక్కలు అనారోగ్యంతో బాధపడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. వీటిలో నోటి నుంచి జొల్లు కారడం, నీరసించి నడవలేని పరిస్థితిలో ఉంటున్నాయి. విషయం మున్సిపల్ అధికారులకు, పశువైద్య ఆసుపత్రి సిబ్బందికి విన్నవించినా పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కుక్కల బాధ చూడలేని జంతు ప్రేమికులు కొందరు వేరే పశు వైద్యులను పిలిపించి చూపించారు. కుక్కలకు సోకిన వైరస్ మనుషులకు సోకే ప్రమాదం ఏమైనా ఉందేమోనని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పశు వైద్యులు వైరస్ సోకిన కుక్కలను పరిశీలించి పార్వో అనే వైరల్ ఇన్ఫెక్షన్ సోకిందని చెప్పారని స్థానికులు అంటున్నారు. ఇది వైరల్ ఇన్ఫెక్షన్ అయినా కానీ మనుషులకు ఎలాంటి ప్రమాదం లేదన్నారు. వైరస్ సోకిన కుక్కల్లో ఒకటి శుక్రవారం ఉదయం చనిపోవడంతో ప్రజల్లో భయాందోళనలు ఎక్కువయ్యాయి. పట్టణంలోనే కాకుండా మండల పరిధిలోని పలు గ్రామాల్లో వీధి కుక్కల్లో కూడా ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నట్లు సమాచారం.


వైరస్ వ్యాధితో బాధపడుతున్న వీధి కుక్క

ప్రొద్దుటూరు ప్రభుత్వ పశువైద్యశాలకు దాదాపు 30 కుక్కలు ఇలాంటి లక్షణాలతో వచ్చినట్లు సమాచారం. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు కానీ పశు వైద్యాధికారులు కానీ వీధి కుక్కలకు తగిన చికిత్స అందించాలని స్థానికులు కోరుతున్నారు.

సచివాలయ వ్యవస్థతో మెరుగైన పాలన

ప్రజాశక్తి - ఖాజీపేట
వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ వ్యవస్థతో ప్రజల వద్దకే పాలన వచ్చిందని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి తెలిపారు. మండలంలోని రావులపల్లె సచివాలయ పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం ఆయన గడపగడపకూ మనప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటి వద్దకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు, రావులపల్లె సర్పంచు పేడేల శివరామిరెడ్డి, ఎపిఐఐసి రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు అచ్చుకట్ల కరీముల్లా, ఎంపిటిసి సభ్యుడు కనపర్తి సుబ్బారెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు రాఘవరెడ్డి, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు మున్వర్ హుస్సేన్, కొత్తపేట గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.


సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

మైలవరం : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని వేపరాల గ్రామంలో శుక్రవారం ఆయన గడపగడపకూ మనప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. గ్రామంలో చేనేతలు అధికంగా ఉన్నారని, వారికి ప్రభుత్వం అన్ని విధాలా సాయం అందిస్తుందని తెలిపారు. అర్హత గల ప్రతి కుటుంబానికి నవరత్న పథకాలలోనే సంక్షేమ ఫలాలు అందేలా చేయడం జగనన్న లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శివగురివిరెడ్డి, ఎంపిడిఒ వై.రామచంద్రారెడ్డి, వైసిపి నాయకులు వినయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.


సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

వచ్చే ఎన్నికల్లో ఖర్మను వదిలించుకుందాం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్
వచ్చే 2024 ఎన్నికల్లో ఈ రాష్ట్రానికి పట్టిన కర్మను వదిలించుకుందామని జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు. మున్సిపాలిటీలోని 4వ వార్డులో శుక్రవారం ఆయన మన రాష్ట్రానికి ఇదేమి కర్మ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందిస్తూనే రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని ప్రజలు గమనించాలన్నారు. ప్రతి ఇంటిలో కూడా ఏదో ఒక సమస్య రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఏర్పడుతోందన్నారు. దీన్ని పరిష్కరించేందుకు వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. అందుకు ప్రజలను చైతన్యం చేయడంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుండాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, దేవగుడి యూత్ నాగేశ్వరరెడ్డి , కిరణ్ రాయల్, తులసిరెడ్డి, జింకల బాషా, సర్దార్, అన్నెబోయిన కొండయ్య, సూర్య పెద్దిరాజు, బట్టు గోపాల్, గుద్దేటి బాలకృష్ణ, మోహన్‌రెడ్డి, బాల పుల్లారెడ్డి, జిట్టా రమణ, మస్తాన్, రాజేష్, సుబ్బారాయుడు, కె.కొండయ్య, పల్లా కొండయ్య, 4వ వార్డు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.


మహిళతో మాట్లాడుతున్న భూపేష్‌రెడ్డి

మండల అభివృద్ధికి సహకరించాలి : విష్ణు


సిఎస్ జవహర్‌రెడ్డితో సమస్యలపై చర్చిస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు
మైలవరం మండల అభివృద్ధికి సహకారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వ సిఎస్ జవహర్‌రెడ్డిని కోరినట్లు వైసిపి మైలవరం మండలం ఇన్‌ఛార్జి దొడియం విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. సింహాద్రిపురం మండలంలో శుక్రవారం జవహర్‌రెడ్డిని కలిసి పలు సమస్యలను చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అనంతరం సిఎస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో చర్చించి వీలైనంత త్వరలో నిధులను కూడా మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు వివరించారు. మండలంలోని సోలార్ ప్లాంట్ నిర్మాణంతోపాటు పలు పరిశ్రమల స్థాపనకు మైలవరం మండలం ఎంతో అనుకూలంగా ఉంటుందని వివరించానని తెలిపారు. సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సహకారంతో మైలవరం మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు.

పాఠశాలకు గుర్తింపు తేవాలి : ఎంపిపి

ప్రజాశక్తి - వేంపల్లె
విద్యార్థులు క్రమ శిక్షణతో మెలిగి ప్రభుత్వ పాఠశాలలకు గుర్తింపు తేవాలని ఎంపిపి లక్ష్మి గాయత్రీ, సర్పంచ్ రాచినేని శ్రీనువాసులు, వైసిపి మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి కోరారు. స్థానిక తల్లిశెట్టి సుబ్రమణ్యం, తల్లిశెట్టి శేషమ్మ జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాలల్లో శుక్రవారం వార్షికోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపిపి, సర్పంచు, వైసిపి మండల కన్వీనర్, స్థల దాతల కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ముందుగా పాఠశాల ఆవరణలో ఉన్న స్థల దాతల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. బాలికల పాఠశాలలో మౌలిక సదుపాయాలు కోసం సర్పంచు రాచినేని శ్రీనివాసులు రూ.20 వేలు అందజేశారు. పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విజయకుమారి, వెంకటరమణయ్య, ఎంపిటిసి భారతి, వార్డు మెంబర్ ముత్యాల ఆంజనేయులు, పాఠశాల కమిటీ చైర్మన్ గురుప్రసాద్, వైసిపి యవజన జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిరెడ్డి, స్థల దాత కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థికి బహుమతి అందజేస్తున్న సర్పంచు రాచినేని శ్రీనివాసులు

పనులను వేగవంతం చేయాలి

పులివెందుల రూరల్ : పురపాలకలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని చైర్మన్ వల్లెపు వరప్రసాద్, ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి సూచించారు. సచివాలయం అమేనిటీ సెక్రెటరీలతో శుక్రవారం పురపాలక సభ భవనంలో కమిషనర్ నరసింహరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న హౌసింగ్ కాలనీలో జరుగుతున్న పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ సుభాష్ చంద్రబోస్, మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు అవస్థలు పడకూడదనే పోటీ

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్
ప్రయివేటు విద్యా సంస్థల ఉపాధ్యాయులు, అధ్యాపకులు నిర్వర్తిస్తున్న బాధ్యతలను చట్ట సభల్లోకి తీసుకెళ్లేందుకే పోటీ చేస్తున్నామని అపుస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు రమణారెడ్డి తెలిపారు. స్థానిక బాలాజీ హైస్కూల్‌లో ఆ స్కూల్ డైరెక్టర్ రవీంద్రారెడ్డి అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రయివేట్ పాఠశాలల తరఫున ప్రభుత్వ మద్దతుతో మని జిల్లావాసి సాయిబాబా విద్యాసంస్థల అధినేత, అపుస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రామచంద్రారెడ్డి నిలబడుతున్నారని తెలిపారు. ఆయన విజయానికి కృషి చేయాలని వక్తలు కోరారు. కార్యక్రమంలో ఎస్ఆర్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వరరావు, జమ్మలమడుగు ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు రామిరెడ్డి, మోహన్‌రెడ్డి, చంద్రఓబులరెడ్డి, దస్తగిరి, లక్ష్మిరెడ్డి, చంద్రహాస్‌రెడ్డి, శేషారెడ్డి, రమేష్‌రెడ్డి వెంకటరమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అపుస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు రమణారెడ్డి

కె.విశ్వనాథ్ మృతి సినీ పరిశ్రమకు తీరనిలోటు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్
సినీ దర్శకుడు కె.విశ్వనాథ్ మృతి తెలుగు చిత్ర పరిశ్రమకు తీరనిలోటని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జిల్లా కమిటీ తరుపున సంతాపం వ్యక్తం చేస్తున్నామని సిపిఎం జమ్మలమడుగు కార్యదర్శి వీరనాల శివనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక స్టూడియోలో సౌండ్ రికార్డు ఆర్టిస్టుగా సినీ జీవితం ప్రారంభించిన ఆయన దర్శకుడిగా సామాజిక సంస్కరణల ఆవశ్యకతపై అనేక మంచి చిత్రాలు అందించారన్నారు. కళాతపస్వి, ప్రఖ్యాత దర్శకుడు తెలుగు, తమిళ సినిమాల్లో నటించిన విలక్షణ నటుడు, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత అని కొనియాడారు. ఆయన చిత్రాల్లో తెలుగు సంస్కృతి ప్రతిబింభిస్తుందన్నారు. విశ్వనాథ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు.

'కుష్టు'ను ప్రాథమిక దశలోనే గుర్తించాలి

ఎర్రగుంట్ల : చిలమకూరు జడ్‌పి హైస్కూల్‌లో శుక్రవారం డాక్టర్ సాయిచరిత ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి లక్షణాలు, చికిత్స గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్పర్శ లేని మచ్చలు, కను బొమ్మలు, కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, అరచేతుల్లో, అరికాళ్లల్లో స్పర్శ లేకపోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యుడ్ని సంప్రదించాలన్నారు. కుష్టు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే వారికి అంగవైకల్యం రాకుండా కాపాడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్, సిహెచ్‌ఒ రమాదేవి, హెల్త్ ఎడ్యుకేటర్ నాగమునిరెడ్డి, హెల్త్ సూపర్వైజర్ విజయకుమార్, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది

పోలింగ్ బూత్‌లపై అభ్యంతరాలుంటే తెలపాలి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్
పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు సంబంధించి పులివెందుల పట్టణ, మండల పరిధిలో పోలింగ్ బూత్‌లపై అభ్యంతరాలు ఉంటే తెలపాలని తహశీల్దార్ మాధవకృష్ణారెడ్డి కోరారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఆయన అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఇప్పటికే శాసన మండలి ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. కార్యక్రమంలో వైసిపి నుంచి పురపాలక చైర్మన్ డాక్టర్ వల్లపు వరప్రసాద్, పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుండి ఏలూరు శ్రీనివాసరెడ్డి, బిజెపి తరపున శశిభూషణ్‌రెడ్డి, టిడిపి నుంచి వెంకట్రామిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి హాజరయ్యారు.

ఉప సర్పంచు ఏకగ్రీవం

ప్రజాశక్తి - లింగాల
మండల పరిధిలోని అక్కులగారిపల్లి ఉప సర్పంచుగా గ్రామానికి చెందిన హేమలలిత శుక్రవారం ఏకగ్రీవంగా ఎంపికైనట్లు ఎంపిడిఒ సురేంద్రనాథ్ తెలిపారు. గతంలో జరిగిన సర్పంచు ఎన్నికల్లో సర్పంచును మాత్రమే ఎన్నుకున్నారు. ఉపసర్పంచు ఎన్నిక కొన్ని కారణాలవల్ల జరగలేదు.

నేడు ఎన్ఎల్ఎం కమిటీ బృందం రాక

ప్రజాశక్తి - లింగాల
మండలంలో నేషనల్ లెవెల్ మానిటరింగ్ (ఎన్ఎల్ఎం) కమిటీ బృందం శుక్రవారం పర్యటించనున్నట్లు ఎంపిడిఒ సురేంద్రనాథ్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అభివృద్ధి పనులను పరిశీలించడానికి వస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా గునకనపల్లి, కోమనూతల, పార్నపల్లి గ్రామాల్లో ఆయా పనులను పరిశీలించనున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులు తమ నివేదికలతో హాజరుకావాలని ఎంపిడిఒ సూచించారు.

సమస్యలు పరిష్కరిస్తాం
- జిల్లా అగ్నిమాపక అధికారి రాంప్రకాష్

ప్రజాశక్తి - వేంపల్లె
అగ్నిమాపక కేంద్రాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని జిల్లా అగ్నిమాపక అధికారి బివిఎస్ రాంప్రకాష్ తెలిపారు. స్థానిక అగ్నిమాపక కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విధులకు సంబంధించిన రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం రాంప్రకాష్ మాట్లాడుతూ వేంపల్లె, పులివెందులలోని అగ్నిమాపక కేంద్రాన్ని కూడా తనిఖీ చేసి, ఉన్న సమస్యలను తెలుసుకున్నామన్నారు. వేంపల్లె అగ్ని మాపక కేంద్రంలో బాత్రూమ్‌లు లేక సిబ్బంది ఇబ్బంది పడు తున్నారని తెలిపారు. ప్రహరీ లేక విష పురుగులు అగ్నిమాపక కేంద్రంలోకి వస్తు న్నట్లు చెప్పారు. సిబ్బంది ఇప్పటికే రెండు పాములను చంపినట్లు తెలిపారు. త్వరితగతిన ప్రహరీ పూర్తయితే సమస్య లేకుండా పోతుందన్నారు. కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మ్యాన్ హరిబాబు, వేంపల్లె ఇన్‌ఛార్జి అధికారి శివకుమార్, ఫైర్ మ్యాన్ ఉత్తమారెడ్డి, రఫీ పాల్గొన్నారు.